జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ  ఆదివారం 15 ఫిబ్రవరి 2026  సంపుటి : 01  సంచిక : 24  పేజీలు : 12  వెల : 4/-  PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com



## కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుంది

- హస్తం పార్టీపై మోదీ విమర్శలు
- అసోంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- విపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధాని ఫైర్
- కాంగ్రెస్ పాలనలో అసోం భయం గుప్పిట్లో ఉండేదని ఎద్దేవా
- 'కాంగ్రెస్ హయాంలోనే 2జీ, 3జీ టెక్నాలజీ- అలాగే 2జీ స్కామ్ కూడా'

## ప్రజల రాజధాని 'అమరావతి'ని నిర్మించాలనే నిబద్ధతతో ప్రభుత్వం పనిచేస్తోంది

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన మంత్రి
రూ.57,868 కోట్ల విలువైన 97 పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు వెల్లడి
10 ప్రాధాన్యతాంశాలను ప్రకటించిన పయ్యావుల



**అమరావతి**

ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే నిబద్ధతతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆయన శనివారం శాసనసభలో ప్రవేశపెట్టారు. స్వయం సమృద్ధి నమూనాలో వివిధ ఆర్థిక సంస్థల ద్వారా నిధులను సమీకరించి రాజధాని పనులను వేగంగా ముందుకు తీసుకెళున్నామని ఈ సందర్భంగా తెలిపారు. - మిగతా3లో

# 3,32,205

## 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ రూపకల్పన



శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
బడ్జెట్: రూ.3,32,205 కోట్లు
రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు
మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు
రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు
ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లు

*శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. వరుసగా మూడోసారి పయ్యావుల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్, 2 సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను మంత్రి ప్రవేశ పెట్టారు.*


3

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు కోబ్రా కమాండోల దుర్మరణం
- ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు కోబ్రా కమాండోల మృతి చెందారు
- ధమ్తరి జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన కమాండోల కారు
- ఈ ఘటనలో మరో కమాండోకు తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం



## భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో రూ.40 కోట్ల విలువైన హెరాయిన్ జారవిడిచిన డ్రోన్

- శుక్రవారం రాత్రి అనుమానిత డ్రోన్ కదలికలను గుర్తించిన స్థానికులు
- డ్రోన్ ఏదో పదార్థాన్ని జారవిడిచినట్లు గుర్తించిన స్థానికులు
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



## ఈశాన్యంలో చారిత్రక ఘట్టం

- తొలి 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ'
- హైవేపై దిగిన మోదీ విమానం
- ఈశాన్య భారతంలో తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ హైవే ప్రారంభం
- ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130 జే విమానంలో దిగిన ప్రధాని
- చైనా సరిహద్దుల్లో కీలకంగా మారనున్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ







## ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

- మోదీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది: అమిత్ షా
- కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదు
- మోదీ ప్రభుత్వం హయాంలో సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పారు- అమిత్ షా కీలక వ్యాఖ్యలు

## గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు!

- దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఏపీపీఎస్సీలో అక్రమాలపై దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటుకు ఉత్తర్వులు
- 27/2018 నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు
- హైకోర్టులో ఈ ఏడాది ఫిబ్రవరి 11న రిట్ అప్పీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు
- అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు




**అమరావతి**

ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 27/2018 నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు జరిగాయని హైకోర్టులో ఈ ఏడాది ఫిబ్రవరి 11న రిట్ అప్పీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు అక్రమాలపై దర్యాప్తునకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. చీఫ్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. మరో సభ్యుడిగా జ×ణ ఎస్పీ కె.చక్రవర్తి నియమితులయ్యారు. దర్యాప్తునకు సంబంధించి సిట్‌కు అన్ని అధికారాలు అప్పగించారు. సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి ఎలాంటి - మిగతా3లో

## 16న అమరావతికి బిల్ గేట్స్



- 3సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే: సీఎం చంద్రబాబు
- తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారు
- ఇప్పుడు సంజీవిని పథకం కోసం వస్తున్నారు
- సంజీవిని పథకానికి ఆర్టీజీఎస్‌లో కార్యక్రమం రూపొందించామన్న సీఎం చంద్రబాబు

**అమరావతి**

సోమవారం(16-2-2026) బిల్ గేట్స్ అమరావతి వస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. బిల్ గేట్స్‌ను 3సార్లు ఏపీ కి తీసుకొచ్చిన ఘనత తనదేనని అన్నారు. ఇదో డెస్టినీ అని చంద్రబాబు తెలిపారు. తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారని, ఇప్పుడు సంజీవిని పథకం కోసం వస్తున్నారని చెప్పారు. దీనికి సంబంధించి ఆర్టీజీఎస్‌లో కార్యక్రమం రూపొందించామని చంద్రబాబు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు జూబ్లీహిల్స్ దాటితే మొత్తం అడవిలా ఉండేదని, 1982లో జూబ్లీహిల్స్‌లో ఇప్పుడు బాలకృష్ణ ఉంటున్న ఇంటి స్థలంలో తనకు ఇల్లు కట్టిస్తానని ఎన్టీఆర్ చెప్పారని గుర్తుచేశారు. అప్పుడు తాను మంత్రిగా ఉండి స్థలం చూసేందుకు వెళ్తే మొత్తం అడవిలా ఉందని తెలిపారు. ఇక్కడికి ఆటోలు కూడా రావని పెద్దాయనతో సున్నితంగా వద్దని చెప్పానన్నారు. ఆ తర్వాత అక్కడ బాలకృష్ణకు ఇళ్లు కట్టించి ఇచ్చారని, - మిగతా3లో




## అమెరికా ఒప్పందంపై ప్రధాని, మంత్రులు భ్రమలు కల్పిస్తున్నారు

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై మరోసారి రాహుల్ విమర్శలు
- వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపణ
- ప్రధాని, ఆయన మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని విమర్శ
- ఎక్స్‌లో వీడియో విడుదల చేసిన రాహుల్

# 3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్

శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. వరుసగా మూడోసారి పయ్యావుల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్, 2 సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను మంత్రి ప్రవేశ పెట్టారు. అనంతరం ప్రసంగాన్ని ప్రారంభించారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగుల పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పేర్కొన్నారు.

**బడ్జెట్ కేటాయింపులు:**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలు, వివిధ కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. ఎన్టీఆర్ భరోసా పథకానికి రూ.27,719 కోట్లు, దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతుకి రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు, స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు, ఉపకారవేతనాలు రూ.3,836 కోట్లు, రూ.సమగ్ర శిక్ష 2,946 కోట్లు, రూ.ఉన్నత విద్య 2,566 కోట్లు కేటాయించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.2,161 కోట్లు, మన బడి, మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి రూ.1,232 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర రూ.654 కోట్లు, యువత, క్రీడలకు రూ.438 కోట్లు, వీబీజీ రామ్‌జీకి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణం రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ రూ.4,000 కోట్లు, జల్‌జీవన్ మిషన్ రూ.4,000 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ రూ.1,037 కోట్లు, ఆయుష్మాన్ భారత్ రూ.838 కోట్లు కేటాయించారు.

**వ్యవసాయం-నీటి భద్రత కేటాయింపులు**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం-నీటి భద్రత కేటాయింపులు చేశారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6,600 కోట్లు, రూ.పోలవరం 6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు.

**మూలధన వ్యయం పెంపు**

మూలధన వ్యయాన్ని గత బడ్జెట్ కంటే ప్రభుత్వం పెంచింది. 2025-26 రివైజ్డ్ అంచనాల్లో మూలధన వ్యయం 39,497.56 కోట్లు ఉండగా, 2026-27 బడ్జెట్ అంచనాల్లో మూలధన వ్యయం రూ.53,915.38 కోట్లు పెంచింది. గత ఏడాది కంటే మూలధన వ్యయాన్ని రూ.14,417.82 కోట్ల మేర ప్రభుత్వం పెంచింది. మూలధన వ్యయం పెంచడం ద్వారా ఆస్తుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. మూలధన వ్యయానికి ఎక్కువ కేటాయింపులు జరపలేదని గత ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయని మూలధన వ్యయం కేటాయింపుల విషయంలో నాటి వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాన్ని వివిధ సందర్భాల్లో కాగ్ తప్పు పట్టిందని పయ్యావుల వెల్లడించారు.

**పన్నుల ద్వారా ఆదాయం**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో రూపాయి రాక పన్నుల ద్వారా ఆదాయం 38 శాతం, పన్నేతర ఆదాయం 3 శాతం, బహిరంగ మార్కెట్ రుణాలు 30 శాతం, కేంద్ర పన్నుల్లో వాటా 19 శాతం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ 10 శాతం ఉంది. రూపాయి పోక సంక్షేమం 17 శాతం, విద్య 11 శాతం, ఆర్థికం 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం 6 శాతం, జలవనరులు 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ 4 శాతం, విద్యుత్ రంగం 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు) 15 శాతం, వడ్డీలు, రుణాల చెల్లింపులు 18 శాతంగా పేర్కొన్నారు.

**రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు**

రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ.41,118.36 కోట్లు ఉండగా, 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.22,002.50 కోట్లు ఉండనుంది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు రూ.80,567.47 కోట్లు ఉంటే, 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ.75,868.09 కోట్లు ఉండనుంది. న్నుల ద్వారా ఆదాయం 38 శాతం, పన్నేతర ఆదాయం 3 శాతం, బహిరంగ మార్కెట్ రుణాలు 30 శాతం, కేంద్ర పన్నుల్లో వాటా 19 శాతం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ 10 శాతం రానుంది. సంక్షేమం ద్వారా 17 శాతం, విద్య 11 శాతం, ఆర్థికం 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం 6 శాతం, జలవనరులు 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ 4 శాతం, విద్యుత్ రంగం 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు) 15 శాతం, వడ్డీలు, రుణాల చెల్లింపులు 18 శాతం జరుగనున్నాయి.

**ప్రజలకు తెలియాలనే ప్రస్తావించాం**

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వివిధ రకాల చర్యలను బడ్జెట్‌లో మంత్రి పయ్యావుల ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల చెల్లింపులు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణ చర్యలను మంత్రి బడ్జెట్లో ప్రస్తావించారు. స్థానిక సంస్థలకు బదలాయించిన నిధులు, అధిక రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు జరిపిన సంప్రదింపుల వివరాలను బడ్జెట్లో ప్రభుత్వం పొందుపరిచింది. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలియచేయడం కోసమే వివరాలను బడ్జెట్టులో ప్రస్తావించామని ప్రభుత్వం వర్గాలు తెలిపారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై వడ్డీలు తగ్గించమని వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపామని మంత్రి పయ్యావుల వెల్లడించారు. 12.3 శాతంగా ఉన్న వడ్డీని 9 శాతానికి తగ్గించేలా ఆయా ఆర్థిక సంస్థలను ఒప్పించామన్నారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాల్లో ఇప్పటి వరకు రూ.43,298 కోట్ల మేర రుణాలకు వడ్డీలు తగ్గించాలని సంప్రదింపులు జరిపామన్నారు. సంప్రదింపుల ఫలితంగా ఏడాదికి రూ.327 కోట్ల మేర ఆదా అయిందని తెలిపారు. మరో రూ.1.20 లక్షల కోట్లకు వడ్డీ రేట్లు తగ్గించాలని సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల్లో రూ.24,811 కోట్లు చెల్లింపులు జరిపామన్నారు. ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణకు ఇరిగేషన్, రహదారుల పనుల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ.37,030 కోట్లు వ్యయం చేశామన్నారు. పంచాయతీలు, మున్సిపాల్టీల బలోపేతం నిమిత్తం ఇప్పటి వరకు ఫైనాన్స్ కమిషన్ నిధులను రూ.3,797 కోట్ల మేర బదలాయించామన్నారు.

**స్కీంల పునరుద్దరణకు రూ.18,701 కోట్లు ఖర్చు**

గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 స్కీంల పునరుద్దరణకు రూ.18,701 కోట్లు ఖర్చు పెట్టామని దీని ఫలితంగా కేంద్రం నుంచి నిధుల విడుదల మరింతగా పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్దరించడానికి తెచ్చిన వివిధ సంస్కరణలను బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. సాస్కి కింద ఇప్పటి వరకు రూ.6,544 కోట్ల మేర నిధులను వినియోగించుకున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో రూ.1,438 కోట్లు సాస్కి నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని అన్నారు. సంపద సృష్టిలో భాగంగా ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటును మంత్రి పయ్యావుల ప్రతిపాదించారు. రూ.100 కోట్ల కార్పస్‌తో ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ వెల్త్ ఫండ్ ద్వారా దేశంలోని వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులను ప్రభుత్వం పెట్టనుంది. ఈ మేరకు ఏపీ వెల్త్ ఫండ్‌లో భాగస్వాములు కావాల్సిందిగా ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నట్టు బడ్జెట్‌లో వెల్లడించారు. వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం చేకూర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు చేసింది.

## 16న అమరావతికి బిల్ గేట్స్

-మొదటిపేజీ తరువాయి

నాలుగేళ్లలోనే అక్కడి పరిస్థితులు చాలా మారిపోయాయని చంద్రబాబు వివరించారు. సినీ హీరోగా బిజీగా ఉంటూ బాలకృష్ణ చెన్నైలో ఉంటే తాను 4ఏళ్లు అదే ఇంటిలో ఉన్నానని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో అక్కడికి సమీపంలో తన ఇల్లు పూర్తయ్యాక అప్పుడు అక్కడికి మారానన్నారు. అమరావతి అభివృద్ధిలోనూ ఇలాంటి గణనీయ మార్పులే ఉంటాయని స్పష్టం చేశారు.

**సీఎం చంద్రబాబుతో కీలక భేటీ!**

బిల్ గేట్స్ ఫిబ్రవరి 16న ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. మొదట ఈ పర్యటన ఈనెల 18వ తేదీన ఉంటుందని అందరు భావించినా 2రోజుల ముందుగానే ఆయన రాష్ట్రానికి వస్తున్నారు. గేట్స్ పర్యటన రాష్ట్రంలో ఒక్క రోజే ఉంటుందా? లేక రెండు రోజులు? ఉంటారా? అనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. బిల్ గేట్స్ ఏపీ పర్యటనలో భాగంగా పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమీక్షలో పాల్గొంటారని సమాచారం. రాష్ట్రంలో విద్య, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలకు ాూ× పరిజ్ఞానాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇప్పటికే ఓ ఒప్పందాన్ని సైతం కుదుర్చుకుంది. అదేవిధంగా అత్యుత్తమ సాంకేతికత ద్వారా ప్రజల ఆరోగ్య అంశాలను పర్యవేక్షించేలా ప్రాజెక్టును కూడా చేపట్టింది. అంతేగాక బిల్ గేట్స్ ఫౌండేషన్ చేయూతతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేయనుంది.

ఇప్పటికే చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇలాంటి విషయాలతో పాటు మరికొన్నివాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమావేశంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చర్చిస్తారని సమాచారం. అలాగే రాజధాని అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ పెట్టే పెట్టుబడులపైనా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనంతరం ఫిబ్రవరి 19వ తేదీన ఢిల్లీలో జరిగే ాూ× సమిట్‌లో బిల్ గేట్స్ పాల్గొంటారు. సీఎం చంద్రబాబు సైతం ఈ సదస్సుకు హాజరవుతారు.

**అమరావతిలో భారీ క్వాంటమ్ కంప్యూటర్**

ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి టెక్నాలజీలో సరికొత్త గుర్తింపుని తీసుకొచ్చేందుకు క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ రాష్ట్రంలో రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులతో అధికారులు జరిపిన సంప్రదింపులు కొలిక్కి వచ్చాయి. మైక్రోసాఫ్ట్ కోసం క్వాంటమ్ వ్యాలీలో 4 వేల చ.అ. విస్తీర్ణంలో భవనాన్ని నిర్మించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు!

-మొదటిపేజీ తరువాయి

ఆంక్షలు లేకుండా పూర్తి అధికారం ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ాూ్రాజలో జరిగిన అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం సూచనలు చేసింది.

**కీలక ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు**

ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై కొద్దిరోజులు కిందట ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్ కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది.

ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది.

**169 గ్రూప్-1 పోస్టులకు 2018లో నోటిఫికేషన్**

2018లో అప్పటి ప్రభుత్వం 169 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా 2019లో పరీక్షలను నిర్వహించారు. 2021లో పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. జవాబుపత్రాలను డిజిటల్ వాల్యూయేషన్ చేశారని నోటిఫికేషన్ ప్రకారం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు 2021లో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌పై విచారించిన న్యాయస్థానం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఏపీపీఎస్సీ 2022లో మాన్యువల్‌గా మూల్యాంకనం జరిపిన తర్వాత ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్-1 ప్రధాన పరీక్షా జవాబు పత్రాలను హ్యాయ్ ల్యాండ్‌లో ఒకసారి, వేరే ప్రాంతంలో మరోసారి మూల్యాంకనం జరిపారని దీనివల్ల తాము అనర్హులు అయ్యామని పలువురు అభ్యర్థులు 2022లో హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

**అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకులోబడే**

ఈ వ్యాజ్యాలపై హైకోర్టు సింగిల్ జడ్జి విచారణ జరిపింది. ఈ దశలో ఇంటర్వ్యూలను నిలువరించలేమన్న న్యాయస్థానం ఇంటర్వ్యూ నిర్వహించేందుకు అనుమతినిచ్చింది. ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన వారిని ఉద్యోగాల్లో నియమించాలని కోర్టు సూచించింది. నియామకాలు జరిపే సమయంలో అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకులోబడే ఉండాలంటూ అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలని ఏపీపీఎస్సీని ఆదేశించింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చారు.

**అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు**

ఈ తీర్పును సవాలు చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలు పొందిన వారు, పొందని వారు ధర్మాసనం ముందు వేర్వేరుగా అప్పీళ్లు వేశారు. అప్పీళ్లలో ఉద్యోగాలకు ఎంపికన అభ్యర్థులు కొందరు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. మాన్యువల్ మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.


# ప్రజల రాజధాని 'అమరావతి'ని నిర్మించాలనే నిబద్ధతతో ప్రభుత్వం పనిచేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

రూ.57,868 కోట్ల విలువైన 97 పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే తమ ప్రభుత్వ నిబద్ధతకు ఇది స్పష్టమైన నిదర్శనమని పయ్యావుల అన్నారు. ఇతర పట్టణాల్లోనూ ప్రాజెక్టులు: ప్రజల రాజధాని అమరావతి అభివృద్ధికి మద్దతు అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధ హోదా కల్పించే ప్రక్రియను ప్రారంభించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలను మంత్రి పయ్యావుల కేశవ్ తెలియజేశారు. అమృత్ 2.0 పథకం కింద 117 పట్టణ, స్థానిక సంస్థలలో మొత్తం 506 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అన్నారు. అదనంగా యూఐడీఎఫ్, ఏఐఐబీ సహకారంతో చేపట్టిన ప్రాజెక్టులు కూడా పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పయ్యావుల కేశవ్ అన్నారు.

**25 లక్షల గృహాలు అందించడమే లక్ష్యం**

ఈ 2 ఏళ్ల వ్యవధిలో యూఐడీఎఫ్ కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ.4 వేల కోట్లను మంజూరు చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో ఆధునిక మెట్రో రైలు వ్యవస్థలో ప్రయాణించే కల త్వరలో సాకారం అవుతుందన్నారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ), ఎన్టీఆర్ నగర్స్ కింద ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు 25 లక్షల గృహ పట్టాలు లేదా ఇళ్లను అందించి, సొంత ఇంటి కలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యమని పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు.



**బడ్జెట్ కేటాయింపులు**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలు, వివిధ శాఖలకు నిధులు కేటాయించారు. విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, అమరావతికి రూ.6,000 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు, పాఠశాల విద్యాశాఖకి రూ.32,308 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకి రూ.22,942 కోట్లు, పర్యావరణ అటవీశాఖకి రూ.714 కోట్లు కేటాయించారు. మున్సిపల్ శాఖకి రూ.14,539 కోట్లు, హోంశాఖకి రూ.9,165 కోట్లు, ఎక్సైజ్ శాఖకి రూ.500 కోట్లు, మౌలిక సదుపాయాల, పెట్టుబడుల శాఖకి రూ.1,283 కోట్లు, సమాచార సాంకేతిక శాఖకి రూ.536 కోట్లు, పౌరసరఫరాల శాఖకి రూ.3,821 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, ఎస్సీ సంక్షేమం రూ.20,644 కోట్లు, ఎస్టీ సంక్షేమం రూ.9,190 కోట్లు, బీసీ సంక్షేమం రూ.51,021 కోట్లు, మైనారిటీ సంక్షేమం రూ.6,090 కోట్లు, మహిళాశిశు సంక్షేమం రూ.4,582 కోట్లు, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ రూ.19,306 కోట్లు, కార్మిక శాఖకి రూ.735 కోట్లు కేటాయించారు.

**బడ్జెట్‌లో పది ప్రాధాన్యత అంశాలు**

రాయసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, నగర ఆర్థిక వ్యవస్థలు, వీబీ జీ రామ్ జీ, రాష్ట్ర సంపద నిధి, నేతలన్నలకు ఉచిత విద్యుత్, స్కూళ్లు, హాస్టళ్ల మౌలిక సదుపాయాలు, టీఆర్ఈడీఎస్ అమలు, క్వాంటమ్ కంప్యూటింగ్, దివ్యాంగులకు ఉచిత బస్సు సర్వీస్, 3 వేల కొత్త పోలీస్ వాహనాలను పది ప్రాధాన్యత అంశాలుగా పయ్యావుల కేశవ్ ప్రకటించారు.

## సామాజిక వర్గాన్ని నమ్ముకున్న వైసీపీ...


**విశాఖపట్టణం :** ఏదైనా ఒక్కసారి చేస్తేనే వర్క్ అవుట్ అవుతుంది. పదే పదే అదే మాట అంటే ప్రజలు వినరు. తెలంగాణలో కెసిఆర్ ని తీసుకుందాం. రెండుసార్లు తెలంగాణ సెంటిమెంట్తో ఎన్నికలకు వెళ్లి గెలిచారు. కానీ మూడోసారి మాత్రం సెంటిమెంట్ తగ్గించి.. జాతీయ భావాలతో వెళ్లారు. అయినా సరే అక్కడి ప్రజలు గుర్తించలేదు. ఏపీలో కూడా అటువంటి సీన్ ఉంది. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్నో రకాల ప్రయోగాలు చేశారు. అందులో కులప్రయోగం ఒకటి. 2014లో కాపులకు రిజర్వేషన్లు ఇస్తానని ప్రకటించారు చంద్రబాబు. ఆ ఒక్క అంశాన్ని పట్టుకొని ముద్రగడ పద్మనాభం పెద్ద ఉద్యమమే చేశారు. అది అంతిమంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చింది. కానీ అదే ముద్రగడ పద్మనాభం వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాన్ని వదిలేశారు. అదే ముద్రగడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినా మొన్నటి ఎన్నికల్లో కాపులు ఇటువైపు చూడలేదు.కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లారు ముద్రగడ పద్మనాభం. 2016 జనవరి 31న తుని కేంద్రంగా ముద్రగడ నేతృత్వంలో కాపు గర్జన సభ ఏర్పాటు చేశారు. చివరకు ఆ ఉద్యమం రైలు తగలబెట్టే వరకు వచ్చింది. ముద్రగడపై కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా తీసుకున్న కొన్ని రకాల నిర్ణయాలు కాపులను ఆకర్షించాయి. నాడు ముద్రగడపై తెలుగుదేశం ప్రభుత్వం పెట్టిన కేసులను కాపు కులం పై జరిగిన దాడిగా చిత్రీకరించడంలో జగన్మోహన్ రెడ్డి సక్సెస్ అయ్యారు. తద్వారా అప్పట్లో టిడిపి పొలిటికల్ గా భారీ డ్యామేజ్ కు గురైంది.అయితే తాజాగా అంబటి రాంబాబు అరెస్టు ఎపిసోడ్ ను కాపులపై జరుగుతున్న దాడిగా చిత్రీకరించేందుకు మరోసారి ప్రయత్నాలు మొదలుపెట్టారు.

## కొరకరాని కొయ్యగా విష్ణుకుమార్ రాజు

**విశాఖపట్టణం :** కూటమి ప్రభుత్వంలో విశాఖ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కొరకరాని కొయ్యగా మారారు. ఆయన వ్యాఖ్యలు ప్రభుత్వంతో పాటు కూటమిని కూడా ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. వరసగా ఆయన ప్రభుత్వానికి, కూటమికి వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయి. విష్ణుకుమార్ రాజు రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో బీజేపీ నుంచి గెలిచిన విష్ణుకుమార్ రాజు 2024 అంటే పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికయ్యారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆయన రూటు మారింది. గతంలో వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడిన విష్ణుకుమార్ రాజు ఇప్పుడు అధికార పక్షంలో ఉంటూ కూడా తాను ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారు.విష్ణుకుమార్ రాజు కొంత ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉన్నందున ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారన్నకామెంట్స్ కూడా ఎక్కువగా వినపడుతున్నాయి. ఇటీవల రుషికొండ ప్యాలెస్ పై మంత్రి వర్గ ఉప సంఘం తీసుకున్న నిర్ణయాన్ని విష్ణుకుమార్ రాజు తప్పు పట్టారు. దానిని స్టార్ హోటల్ కు ఇస్తే సామాన్యులకు ఎలా ప్రవేశం దొరకుతుందని ఆయన సూటిగానే ప్రశ్నించి ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టారు. తర్వాత భోగాపురం ఎయిర్ పోర్టు లో ట్రయల్ రన్ పూర్తయిన సందర్భంగా కూడా విష్ణుకుమార్ రాజు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే కంటే విశాఖ నుంచి విజయవాడకు వందేభారత్ రైలులో వెళితే సమయం ఆదాఅవుతుందని చెప్పి ఇబ్బందిలోకి నెట్టారు. రైల్వే మంత్రికి విశాఖ నుంచి విజయవాడకు వందే భారత్ రైళ్లు వేయాలని తాను కోరతానని విష్ణుకుమార్ రాజు చెప్పారు.ఇక గూగుల్ డేటా సెంటర్ పై కూడా ఆయన వ్యాఖ్యలు కూటమి పార్టీలో కలకలం రేపాయి. గూగుల్ డేటా సెంటర్ వస్తే విశాఖ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని, పర్యావరణం దెబ్బతింటుందన్న ఆందోళనను విష్ణుకుమార్

# నేడు కనుల పండుగగా శివపార్వతీల కళ్యాణం.



**కోవెలకుంట్ల (ప్రజా జ్యోతి పిబ్రవరి = 14 )(యస్.భాస్కర్ రిపోర్టర్) :** బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలంలోనికంపమల్ల గ్రామము లో వెలసిన శ్రీ ఈశ్వరస్వామి దేవస్థానం నందు శివరాత్రి రోజున ఆదివారం అర్ధరాత్రి 12:06 నిమిషాలకు మహాన్యాస ఏకవరీ రుద్రాభిషేకం మరియు తెల్లవారుజామున 2:06నిమిషాలకు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం ముత్యాల తలంబ్రాలతో మేళతాళాలతో అశేష జనవాహిని మధ్య జరుగును అని అలాగే మరుసటి రోజు గ్రామము లో పార్వతి పరమేశ్వరుల దంపతుల పల్లకి గ్రామంలోని పురవీధులలో ఊరేగింపు మరియు అన్నదానం జరుగును అని ఆలయ పూజారి తంబళ్ల భాస్కరయ్య గారు తెలియచేశారు..కావున ప్రతి ఒక్కరు ఈ శివపార్వతుల మహోన్నతమైన కార్యక్రమం లో పాల్గొని స్వామి కృప కు పాత్రులు కావలసిందిగా అలాగే స్వామి యొక్క తీర్థప్రసాదాలు తీసుకోవలసిందిగా తెలుపడము అయినది.

# అవుకు రిజర్వాయర్ నుండి విడుదల అయిన నీరు

## అవుకు జలాలతో సాగుకు ఊపిరి

## మైలవరంమండలం రైతులకు అవుకు నీటి వరం



**ఫిబ్రవరి 14 మైలవరం (ప్రజా జ్యోతి) :** మైలవరం మండలం పరిధిలోని రైతులకు ఎంతో మేలు చేస్తోంది. సాగు భూములకు నిండా నీరు అందుతుండటంతో రైతులు పంటల సాగును ధైర్యంగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా వరి, పత్తి, కూరగాయల పంటలు సాగు చేసే రైతులకు ఈ నీరు ఎంతో ఉపయోగకరంగా మారింది.ఈ ఏడాది వర్షపాతం ఆశించినంతగా లేకపోయినా, రిజర్వాయర్లో నిల్వ ఉన్న నీటిని విడుదల చేయడం వల్ల రైతులకు పెద్ద ఊరట లభించింది. సాగునీటి కొరత కారణంగా ఆందోళనలో ఉన్న రైతులు ఇప్పుడు పంటల సాగుపై ఆశలు పెట్టుకున్నారు. నీటి అందుబాటు పెరగడంతో బోర్లు, మోటార్లపై ఆధారపడే అవసరం కూడా కొంతవరకు తగ్గింది.స్థానిక రైతులు అవుకు రిజర్వాయర్ నీరు నిరంతరంగా అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారులు కూడా నీటి పంపిణీని సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రతి గ్రామానికి సమానంగా నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నారు.రైతులు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేర మాత్రమే వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. నీటి సంరక్షణతో పాటు సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.మొత్తంగా అవుకు రిజర్వాయర్ నీరు మైలవరం మండల వ్యవసాయానికి కీలకంగా మారి, రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా చేస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

# శ్రీ దామాదర సంజీవయ్యకు ఘన నివాళులు



**కోవెలకుంట్ల( బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరి =14 )(యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె పట్టణంలో దళిత తొలి ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105 వ జయంతి సందర్భంగా శనివారం నాడు బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సం దర్భంగా మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మాలల వివ కిశోరం బడుగు బవీన వర్గాల కోసం పాటు పడుతన్న దస్తగిరి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఫిబ్రవరి 14వ తారీఖున 1921 వ సంవత్సరం ఉమ్మడి కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించారని రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షులుగా పనిచేసే అత్యున్నత పదవులు నిర్వహించారని నిరాంభ్రతకు సంక్షేమ కార్యక్రమాలకు చిరునామగా నిలిచారని ముఖ్యమంత్రిగా 1960 నుండి 1962 వరకు 38 సంవత్సరాల అతి చిన్న వయసులో రికార్డు సృష్టించారని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కేంద్ర మంత్రిగా రాష్ట్ర మంత్రిగా దాదాపుగా 20 సంవత్సరాలు సేవలు అందించారని నిజాయి నిజాయితీకి విలువలకు మారుపేరు సంజీవయ్య గారిని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన మరణాంతరం విశాఖపట్నంలో దామోదరం సంజీవయ్య నేషనల్ అకాడమీ లా కాలేజ్ ఏర్పాటు చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు రాయలసీమ అధ్యక్షులు బి మద్దిలేటి జిల్లా కార్యదర్శి కే శివుడు బనగానపల్లె మాల మహానాడు అధ్యక్షుడు కొత్తపేట నరసింహుడు అంబాపురం వెంకటేశు మైనార్టీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గాజుల గౌస్ వీరా తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీల బతుకు చిత్రం!

## అడవి తల్లి అమాయక బిడ్డలైన ఆదివాసుల ఆక్రందనలు, నేటి ఆదివాసులపై ప్రత్యేక కథనం

-- ములిశెట్టి రమేష్




**ప్రజాజ్యోతి ప్రతినిధి(ఎటపాక, పోలవరం జిల్లా) :** పచ్చని అడవుల్లో కల్మషం కల్లాకపటం తెలియని స్వేచ్ఛా జీవులు అమాయకత్వానికి మరోరూపం వారు...స్వచ్ఛమైన తేనె లాంటి మనసున్న మనుషులు వారు...కల్లాకపటం తెలియని ఆ అడవి బిడ్డలే నేడు 'ఆధునిక అభివృద్ధి' కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నారు.అడవి తల్లి ఒడినే ఆసరాగా , జీవనాధారంగా ఎంచుకుని, ప్రకృతినే దైవంగా పూజించే ఆదివాసీల సంస్కృతి, మనుగడ నేడు అంతరించిపోయే పరిస్థితులను తట్టుకోలేక బావురుమంటున్నారు.తరతరాలుగా కాపాడుకుంటూ వచ్చిన జీవనశైలి, అభివృద్ధి పేరుతో జరుగుతున్న దూకుడుకు తట్టుకోలేక క్రమంగా కనుమరుగవుతోంది.

**సంతలే ఆధారం... దోపిడీకే ద్వారం :** వారంతపు సంతలు ఆదివాసీల ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలు. కానీ ఇదే వారి అమాయకత్వం వ్యాపారస్తులకు పెట్టుబడిగా మారింది.అటవీ ఉత్పత్తులను తక్కువ ధరకు కొల్లగొడుతూ, నగరాల నుంచి తెచ్చిన నిత్యావసరాలను అధిక ధరలకు విక్రయిస్తూ గిరిజనులను నిలువునా దోచుకుంటున్నా వారెప్పుడూ ప్రశ్నించలేదు.

**జీవనభృతి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు...** అభివృద్ధి పేరుతో పచ్చని అడవుల్లో చేస్తున్న మైనింగ్,అడవుల నరికివేతల వలన ఆదివాసీలు పకృతి కూడా సహకరించక వ్యవసాయం ,అటవీ ఉత్పత్తుల సేకరణ కూడా కష్టం కావడంతో కట్టుబట్టలతో నివాసాలను వదిలి ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు వలస కూలీలుగా వెళ్ళే దుస్థితి రావడం శోచనీయం. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఐటీడీఏలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా ఉంది.

**అందని సంక్షేమం ,అభివృద్ధికి ఆటంకాలు:** ప్రభుత్వాలు ప్రకటించే పథకాలు కొండ కోనల్లో ఉన్న గూడేసలకు చేరడం లేదు. అభివృద్ధి అన్నది మాటలకే పరిమితమై, సంక్షేమం అరకొరగా అందించినా ఫలితం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా శూన్యంగా మారింది.

**ఆదివాసి బిడ్డలు విద్యకు దూరం:** అక్షర జ్ఞానం అందరికీ అందాలన్న లక్ష్యం ఇక్కడ నెరవేరడం లేదు. పాఠశాలలు లేవు... ఉన్నా మైళ్ల దూరంలో ఉన్నాయి. దీంతో చిన్నారులు చదువుకు దూరమై బాలకార్మికులుగా మారుతున్నారు.

**విద్యుత్ శూన్యం చీకట్లోనే బతుకులు...** డిజిటల్ యుగంలోకి దేశం అడుగుపెడుతున్నా, అనేక ఆదివాసీ గ్రామాలు ఇప్పటికీ చీకట్లోనే మగ్గుతున్నాయి.చాలా గ్రామాల్లో కరెంటే లేదు. కొన్ని చోట్ల ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థలు నాణ్యత లోపంతో మూగబోయాయి.రహదారుల్లేని గ్రామాలు, అత్యవసర పరిస్థితుల్లో నరకయాతన సరైన రహదారి సౌకర్యం లేక కాలి నడకే ఆధారం. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు, రోగులను డోలీలపై మోసుకుంటూ ఆసుపత్రులకు తరలించాల్సిన దుస్థితి నేటికీ కొనసాగుతోంది.

**వైద్యం 'నిల్'... నాటు మందులే దిక్కు :** కొన్ని సరిహద్దు రాష్ట్రాల ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నా, సిబ్బంది కొరత, మందుల లేమి తీవ్రంగా వేధిస్తోంది.దీంతో జబ్బు చేస్తే ఇప్పటికీ నాటు మందులు, మూలికా వైద్యమే వారికి శరణ్యంగా మారింది. సరైన వైద్యం అందక అనేక మంది ఆదివాసీలు అకాల మరణం పాలవుతున్నారు.

**ముగింపు:** "ఆంధ్రా జీవనాడి పోలవరం ప్రాజెక్టు అవసరమే..అదే విధంగా ఆదివాసీ జీవనశైలి ,వారి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా పాలకులు వారిని సంరక్షించాల్సిన అవసరం ఉంది ,లేదంటే ఇప్పుడు ఆదివాసీలు మనుగడపై ఉన్న మిలియన్ డాలర్ల ప్రశ్న ఎన్నటికి స్పష్టత లేకుండా ప్రశ్నగా నిలిచి పోతుంది. పాలకులు దీనికి పరిష్కార మార్గం చూపాలి. ఐటీడీఏల ద్వారా నిధులను సద్వినియోగం చేస్తూ మౌలిక వసతులు కల్పించాలి.ఆదివాసీల సంస్కృతిని కాపాడుతూనే వారిని అభివృద్ధి పథంలోకి నడిపించాలి.అప్పుడే పచ్చని అడవి తల్లి హాయిగా ఊపిరి పీల్చుకుంటుంది.


**నివేదిక:**
ములిశెట్టి రమేష్ ప్రజాజ్యోతి ప్రతినిధి,ఎటపాక -- పోలవరం జిల్లా(తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాలు) 8500604575

# అమర వీర జవానులకు అశ్రు నివాళి




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** నేటితో జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ఆత్మహతి ఉగ్రదాడికి ఏడేళ్ల సందర్భాన్ని పురస్కరించుకొని 2019 ఫిబ్రవరి 14వ తేదీన సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా జిల్లాలోని జాతీయ రహదారిపై అవంతి పోర వద్ద భద్రత దళాలపై జేసే మహమ్మద్ ఉగ్రవాది ఆత్మహతి దాడిలో అసువులు బాసిన 40 మంది సి ఆర్ పి ఎఫ్ అమర వీర జవానులకు అశ్రునివాళి అర్పిస్తూ సెల్యూట్ చేస్తూ బ్లాక్ డే కార్యక్రమాన్ని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని నాలుగు రోడ్ల కూడిలి వద్ద ప్రజ్ఞ హై స్కూల్ వై పి ఎం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం మరియు ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ టౌన్ సిఐ ఎం యుగంధర్, ఉయ్యాలవాడ ఎస్సై పి రామిరెడ్డి, రుద్రవరం ఎస్సై జయప్ప, ఆళ్లగడ్డ రూలర్ ఎస్సై వరప్రసాద్, డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి వైపిపిఎం హెచ్ఎం వీర రాఘవయ్య ప్రజ్ఞ హెచ్ఎం భాష అరుణోదయ హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ ఇమ్రాన్ భాష తో కలిసి పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది అమరవీర జవానుల చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించి జై జవాన్ జోహార్ జోహార్ జవాన్ భారత్ మాతాకీ వందేమాతరం జయహో భారత్ అంటూ 40 మంది సి ఆర్ పి ఎస్ జవాన్లకు పేరు ఎరునా జోహార్లు తెలిపి జవాన్లు అందరికీ సెల్యూట్ చేసి దేశ భక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ దేశ సరిహద్దులో సైనికుల రక్షణ సాహసం పం-్రమం దేశభక్తి మహోన్నతమైనవి విద్యార్థులందరూ భారత సైనికులను గౌరవించాలి మరియు రైతులను కూడా గుర్తుంచుకోవాలని గుర్తించుకోవాలని తెలిపారు పుల్వామా ఉగ్రదాడి భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజుగా విషాద సంఘటనగా భారతీయుల హృదయాలలో చెరగని ముద్ర నిలిచిపోయిందన్నారు దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటూ తమ ప్రాణాలను తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న మన భారత దేశ సైనికుల త్యాగం పోరాటం అనితర సాధ్యం అన్నారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షుడు టి అమీర్ భాష మాట్లాడుతూ పుల్వామా ఉగ్రదాడికి అసువులు బాసిన అమరవీర జవానుల త్యాగాలను దేశవ్యాప్తంగా స్మరించుకుంటూ బ్లాక్ డే గా నేడు జరుపుకుంటూ సైనికులే నిజమైన హీరోలు నిజమైన దేశభక్తులు విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని భారత సైనికులుగా ఆళ్లగడ్డ ఖ్యాతిని ప్రపంచానికే చాటి చెప్పి జన్మభూమి ఋణం తీర్చుకునే అవకాశం మాత్రమే ఒక్క సైని ఒక్క సైనికుడుకు దక్కుతుంది డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సైనికుల పరాక్రమం త్యాగం ప్రేరణ దాయకం విద్యార్థులు సైనికుల తీయాగలను నిత్యం స్మరించుకోవాలని తెలిపారు.

# మహాశివరాత్రి సంధర్బంగా శివపార్వతుల కళ్యాణం



**కోవెలకుంట్ల (ప్రజా జ్యోతి పిబ్రవరి= 14) (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలంలోనిభీమునిపాడు గ్రామంలో మహాశివరాత్రి మహోత్సవంపద్మనాభస్వామి ఆశ్రమము భీమబ్రహ్మేశ్వర క్షేత్రము కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామము లో ఆదివారం నాడు మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమములు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమునిపాడు భీమ బ్రహేశ్వర క్షేత్రములో వెలసిన పంచబ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయములో ఉదయానందగిరి స్వామి వారి ఆశీస్సులతో మహాశివరాత్రి పర్వదినము పురస్కరించుకొని 15.02.2026 వ తేది ఆదివారము జరుపబడు విశేష పూజ మరియు అభిషేకములు.15.02.2026వ తేది ఉదయం:గం.. 4.00 లకు గం.. 5.00 లకు గం.. 5.30 ని.లకు గం.. 7.30 లకు గం.. 7.45ని.లకు గం..9.30 ని.ల నుండి అవధూత శ్రీశ్రీశ్రీ పద్మనాభస్వామి వారికి అభిషేకం. పంచబ్రహ్మలింగేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకముప్రత్యేక హారతులు తీర్ధ వితరణ పంచబ్రహ్మ లింగేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన గం..12.00 గం..లకు మహానైవేద్యము గం.. 12.00 ల నుండి ప్రసాద వితరణ గం..12.30 ని..ల నుండి సత్సంగము మరియు పురాణ కాలక్షేపము15.02.2026వ తేది సాయంత్రం:గం.. 6.00 నుండిగం.. 7.30 లకుగం.. 8.00 లకుప్రత్యేక హారతులు రాత్రి గం.. 9.00 లకు నిత్యపూజ తీర్ధ మరియు ప్రసాద వితరణభజన కార్యక్రమము రాత్రి 10.00 గంటల నుండి వేద బ్రాహ్మణులచే పంచబ్రహ్మలింగేశ్వర స్వామి వారికి చెరకు మరియు అన్ని రకములు । పండ్లరసాలతో అభిషేకములు లింగోద్భవకాలమున రామరసాభిషేకము, జలాభిషేకము మరియు 16-2-2026 ఉ. 6-00 గం.లకు శివపార్వతుల కళ్యాణము.

# ఆళ్లగడ్డ అర్బన్ ఎస్ఐ గా చిన్న పీరయ్య పదవి బాధ్యతలు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా చిన్న పీరయ్య శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. టౌన్ సీ.ఐ యుగంధర్ ను కలిసి ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన సిరివెళ్ల ఎస్సైగా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎస్సై చిన్న పీరయ్య తెలిపారు.

# బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్....







**కోవెలకుంట్ల ( బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరి = 14 )(యస్.భాస్కర్ రిపోర్టర్ ):** బంజారా జాతిని సన్మార్గంలో నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ ..బంజారా జాతి కోసం ప్రాణ త్యాగం చేసుకొన్న గొప్ప సంఘ సంస్కర్త సేవాలాల్ మహారాజ్ ..బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి స్వగృహం నందు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 287 జయంతి మహోత్సవాలను నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు..శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి చిత్రపటానికి హారతి ఇచ్చి పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు..పాల్గొన్న వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్సార్సీపీ ాూ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాండ్లావత్ శ్రీనివాస్ నాయక్, వైఎస్సార్సీపీ రాష్ట్ర ాూ సెల్ కార్యదర్శి ఈశ్వర్ నాయక్, వైఎస్సార్సీపీ రాష్ట్ర ాజ సెల్ కార్యదర్శి దండు మధుబాబు,ఎస్ లక్ష్మానాయక్,రాముడు నాయక్,రాజునాయక్,రాజా నాయక్,చంద్ర నాయక్, తౌరే నాయక్, సక్రు నాయక్, కంబగిరి రాముడు నాయక్, సొమ్లా నాయక్,మనోహర్ నాయక్,రామోజీ నాయక్ తదితరులు.....

# మెడికల్ మరియు డ్రగ్స్ మాఫియాను అరికట్టాలి

**కోవెలకుంట్ల (బనగానపల్లె ) (ప్రజా జ్యోతి ఫిబ్రవరి )(యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లెలో ప్రైవేట్ హాస్పటల్ దోపిడి పై జిల్లా వైద్య శాఖ అధికారులు దాడులు నిర్వహించాలి సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుల భాగంగా ఈరోజు బనగానపల్లె పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సిపిఐ నాయకులు మాట్లాడుతూ బనగానపల్లెలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నటువంటి మెడికల్ షాపులను సీజ్ చేయాలని అలాగే విచ్చలుడిగా డ్రగ్స్ పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్న ఫార్మ కంపెనీలను సీజ్ చేయాలి బోగస్ మరియు నాణ్యతలేని మందులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దాడులు నిర్వహించాలి డ్రగ్స్ కంట్రోల్ వ్యవస్థను బలోపేతం చేసి బాధ్యులపై కఠిన శిక్షలు విధించాలి దేశంలో ప్రజల ప్రాణులతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియా దందా విపరీత స్థాయికి చేరుకుందని నాణ్యతలేని నకిలీ మరియు సబ్ స్టాండర్డ్ మందులు విచ్చలవిడిగా మార్కెట్లో చలామణి అవుతున్నాయి అని కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ మెడికల్ మాఫియా దందా అని అరికట్టి లని ఫార్మాస్యూటికల్ కంపెనీలు అధిక లాభాల కోసం నాణ్య తను తాకట్టు పెడుతున్నాయని ప్రైవేట్ ఆస్పత్రిలో అవ సరంలేని టెస్టులు చేస్తూ పేద ప్రజల నుంచి లక్షల రూపా యలు వసూలు చేస్తున్నారని ల్యాబ్ సెంటర్లో వైద్యులతో అవినీతి కమిషన్ వ్యవస్థ నెలకొల్పి ప్రజల జేబులో ఖాళీ చేస్తున్నారని వారు అన్నారు కావున రాష్ట్రవ్యాప్తంగా బోగస్మందలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అలాగే డ్రగ్స్ ఇన్స్పెక్టర్ల ఖాళీలను భర్తీ చేసి దాడులు నిర్వహించాలని వాళ్లు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ఇూ×ూఖీ జిల్లా అధ్యక్షులు పి. ఎర్రి స్వామి ఔక్ కార్యదర్శి నాగంజినేయులు రమేష్ సిపిఐ మండ ల నాయకులు ఖాదర్ సుబ్రహ్మణ్యం ఇూ×ుఖజ అధ్యక కార్యద ర్శి కుల్లాయ్ స్వామి. రవి మహిళా సమాఖ్య అధ్యక్షులు అక్క న్న గారి ఎల్లేశ్వరి. నర్సమ్మ పద్మావతి ఇూ×ూఖీ బనగానపల్లె అధ్యక్షులు మాథష్ సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు




# ఎంపీ బైరెడ్డి శబరి కి పుష్పగుచ్చం అందజేస్తున్న ఇరిగెల సోదరులు




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :**నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బైరెడ్డి శబరి లోక కళ్యాణార్థం చేపట్టిన శ్రీశైలం పాదయాత్ర శనివారం నాడు వెంకటాపురం గ్రామానికి చేరుకుంది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలపై వారు చర్చించుకున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు డాల్ రత్నమయ్య, ముళ్ళ షరీఫ్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు 'లయన్స్', 'రెడ్ క్రాస్' బాసట

మొత్తం 18 వేల రూపాయల సాయం అందజేత

ఎమ్మెల్యే శిరీషా దేవి అభినందనలు



**ఎటపాక, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని నల్లకుంట గ్రామ పంచాయతీలో అగ్నిప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలు మానవత్వంతో ఆదుకున్నాయి. గ్రామానికి చెందిన నూపా శంకర్ దంపతుల నివాసం ఇటీవల అగ్నికి ఆహుతై పూర్తిగా కాలిపోయిన విషయం విదితమే. టీడీపీ గ్రామ అధ్యక్షుడు కొమరం నగేష్ ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా వారు తక్షణమే స్పందించారు. లయన్స్ క్లబ్ తరఫున బాధితులకు రూ. 6,000 నగదుతో పాటు, రూ. 2,000 విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. అలాగే రెడ్ క్రాస్ సంస్థ తరఫున ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధి డాక్టర్ కాంతారావు ఆధ్వర్యంలో రూ. 10,000 విలువైన వంట సామాన్లు, దుప్పట్లు మరియు బర్కాలను బాధితులకు అందజేశారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ఈ ప్రమాద ఘటనపై ఆరా తీశారు. సహాయం అందించిన లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సంస్థల ప్రతినిధులను ఫోన్ ద్వారా అభినందించారు. అనంతరం బాధిత మహిళ నూపా రాములమ్మతో ఫోన్ లో మాట్లాడి.. "నేను మీకు తోడుంటాను, ధైర్యంగా ఉండండి" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పి. కమల కుమారి, సెక్రటరీ సిద్ధారెడ్డి, క్లబ్ సభ్యులు నరసింహచారీ, డాక్టర్ కృష్ణ ప్రసాద్, కొమరం నగేష్, సున్నం కన్నారావు తదితరులు పాల్గొన్నారు. సర్వస్వం కోల్పోయిన తమకు అండగా నిలిచిన దాతలకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# యాగంటిలో ధ్వజారోహణతో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు





**కోవెలకుంట్ల (బనగానపల్లే )(ప్రజా జ్యోతి ఫిబ్రవరి =14 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** నగానపల్లె, ఫిబ్రవరి 14 : బనగానపల్లె మండలం ఎర్రమల కొండల్లో వెలసిన మహిమాన్విత శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో శనివారం మహాశివరాత్రి వైభవంగా బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో డి పాండురంగారెడ్డి, చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఉత్సవాల సందర్భంగా గర్భాలయంలో శ్రీ ఉమామహేశ్వరస్వామి విగ్రహాలకు, ఎదురుగాఉన్న అలంకార మండపంలోని స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలతోపాటు గణపతి పూజ, పుణ్యాహవచనం, త్రిశూల చండీశ్వరార్చన, దీక్ష కంకణధారణలను భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం వద్ద ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, ముఖ్య అర్చకుడు సత్యనారాయణ శర్మ, సహాయ అర్చకులు లోక్ నాథశర్మ దేవేంద్ర శర్మ, రాఘవేంద్రశర్మ, వేద పండితులు కిషోర్ శర్మలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానించేందుకు వీలుగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు,ఆలయ సిబ్బంది ప్రసాద్,రమేష్ బాబు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన ఆంధ్రప్రభ విలేకరి ప్రవీణ్

పుల్వామా దాడిలో మృతి చెందిన వీర సైనికులకు నివాళులు



**డోన్ ప్రజా జ్యోతి :** పుల్వామా దాడిలో రక్తం చిందించి వీరమరణం పొందిన సి.ఆర్.పి.ఎఫ్ జవానుల ను స్మరిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రవి శేఖర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. డోన్ పట్టణంలోని ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రిటైర్డ్ ఆర్మీ వారికి శాలువాతో సత్కరించి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను గుర్తుంచుకోవలసిన అవసరం దేశ ప్రజలందరికీ ఉందని తెలిపారు. వీర జవానులు లేనిదే మనం లేము అని వారు గుర్తు చేశారు. పుల్వామా దాడి మన దేశానికి చీకటి రోజు అవుతుందని, ప్రాణ త్యాగం చేసిన వీర సైనికుల సేవలను స్మరించుకోవాలని తెలిపారు. అందుకే ఈరోజును బ్లాక్ డే గా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ, జిల్లా ఉపాధ్యక్షుడు సందు వెంకటరమణ, బిజెపి మండల అధ్యక్షుడు మరియు అడ్వకేట్ బొంకూరి రవికుమార్, బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు టి ఈ రాఘవేంద్ర గౌడ్, జనసేన నియోజకవర్గ నాయకుడు అలా మోహన్ రెడ్డి, జె.కె టైర్స్ డీలర్ వై హనుమంత రెడ్డి, ఈ మోహన్ గౌడ్, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు రక్తదాతలు పాల్గొన్నారు.

# వెబ్‌ల్యాండ్ నమోదు కోసం స్పందనకు వెళ్లిన బొజ్జ రాముడు

- న్యాయం చేయాలని విజ్ఞప్తిలి




**పోరుమామిళ్ల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** కలసపాడు, మండలం, ముదిరెడ్డిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ రాముడు (తండ్రి: కొండయ్య) తన కుటుంబానికి చెందిన భూమిని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**వివరాల్లోకి వెళితే...**పోరుమామిళ్ల మండలం అక్కలరెడ్డి పల్లి గ్రామ పొలము సర్వే నంబర్ 1632/బూ లో ఉన్న మొత్తం ఎకరం 1.72 సెంట్ల భూమిలో, తన తండ్రి వాటాగా వచ్చిన 0.25 సెంట్ల భూమిపై గౌరవ జూనియర్ సివిల్ కోర్టు, బద్వేలు ద్వారా హక్కు పొందినట్లు బొజ్జ రాముడు తెలిపారు. ఆ మేరకు తన తల్లి పేరున వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలంటూ 07-08-2023 తేదీన స్పందన కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారికి దరఖాస్తు చేశానని చెప్పారు. మండల రెవెన్యూ కార్యాలయ రికార్డుల ప్రకారం ఈ భూమి పట్టా భూమిగా నమోదై ఉందని అధికారులు గుర్తించారు. ఈ భూమిని గతంలో బొజ్జ రాముడి తాత తిరుమలయ్య గారు 1967 సంవత్సరంలో కొనుగోలు చేసినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. అనంతరం కొంత భూమిని ఇతరులకు విక్రయించినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. భూమిపై ప్రస్తుతం నివాస గృహాలు ఉండటంతో, పూర్తి స్థాయి విచారణ నిర్వహించేందుకు సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సమగ్ర విచారణ అనంతరం పూర్తి నివేదికను రెవెన్యూ డివిజనల్ అధికారికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. అయితే తనకు న్యాయబద్ధంగా వచ్చిన భూమిని ఇప్పటికీ వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని బొజ్జ రాముడు వాపోయారు. కావున అధికారులు వెంటనే స్పందించి తన భూమిని వెబ్ ల్యాండ్ లో నమోదు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# పామిడి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో శివ దీక్ష మాల ఇరుముడి

పామిడి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో శివ దీక్ష మాల ఇరుముడి నాగేష్. యాదవ్.కి వైఎస్ఆర్సిపి ఆర్గనైజేషన్ పెమ్మకచెన్నకేశవరెడ్డి రావడం జరిగినది






**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరోసుబ్బు :** ఈరోజు పామిడి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో రోజులు శివదీక్ష ముగించుకుని నగేష్ యాదవ్, రామగిరి ధనుంజయ, ఇరుముడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురం జిల్లా ూూ=జూ ఆర్గనైజేషనల్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవ రెడ్డి మీసాల రామచంద్ర , సాకే ఓబులేష్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి,3ళిజ ఎష్ఘుఅఅవశ్రీ కుల్లాయి స్వామి లిప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బులితదితరులు పాల్గొన్నార.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో సీపీఐ విజయం పై హర్షం



**ఎటపాక, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) సాధించిన విజయంపై ఎటపాక సీపీఐ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో విజయానికి కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు అభినందనలు తెలిపారు. ప్రజలు సీపీఐ పార్టీపై ఉంచిన విశ్వాసమే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. సీపీఐకి లభించిన మద్దతు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, ఈ విజయంతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ లక్ష్యమని, ప్రజల ఆశలను నిలబెట్టే విధంగా పని చేస్తామని నాయకులు వెల్లడించారు.

# దానే ప్రసాద్ వివాహ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



**ఎటపాక, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కృష్ణవరం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ దానే రాజు సోదరుడు దానే ప్రసాద్ వివాహ వేడుక శనివారం కృష్ణవరంలో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు ముvvా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, ఎటపాక టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ మాచినేని రాజేష్, గిరిజన నాయకుడు పెనుబల్లి సాయిబాబు, ములిశెట్టి శేఖరం, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**ఫిబ్రవరి 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి ):** స్థానిక సంతపేట బిఈడి కాలేజ్ వెనుక ఈద్గా మిట్ట నందు ప్రఖ్యాత కంటి వైద్య ఆసుపత్రి వాసన్ ఐ కేర్ అనే జాతీయస్థాయి పేరు ప్రఖ్యాతలు కలిగిన సంస్థ వారి సహకారంతో, అత్యంత నైపుణ్యం కలిగిన వారి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో, ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు వందకు పైగా వ్యక్తులు హాజరై వారి సేవలను పొందడం జరిగినది. ఎక్కువ మందికి కంటి అద్దములు రాయడం జరిగినది. సుమారు 15 మంది వ్యక్తులకు శుక్లపరీక్ష అవసరమై వారికి శస్త్ర చికిత్స నిమిత్తమై అల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో వారిని వాసన్ ఐ కేర్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రత్యేక పరీక్షలు నిర్వహింపజేసి, శస్త్ర చికిత్స కొరకు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలు అల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు చేస్తున్న ఉచిత సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారి తరఫున ఆప్తమాలజిస్ట్ డాక్టర్ యగ్నేశ్వరి, ఏ ఆర్ టెక్నీషియన్ ఈశ్వర్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ కృష్ణ నరేష్ గార్లు మరియు అల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ హసన్ బేగ్ సంస్థ సభ్యులు ఎం.లక్ష్మీ శ్రీ, సయ్యద్ ఖాదర్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీ. శే. పి. సత్యవతి జ్ఞాపకార్థం కుండాలేశ్వరం ఉచిత ఆటో సౌకర్యం




**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ పార్వతి సమేత కుండలేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు కాట్రేనికోన నుండి కుండలేశ్వరం వరకు క్రీ.శే.పి. సత్యవతి జ్ఞాపకార్థం ఉచిత ఆటో సర్వీస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వారి కుమారుడు పి ఎస్ ఎన్ రాజు (విలేఖర్ రాజు) తెలిపారు. ఈ సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతు మహాశివరాత్రి మాఘమాస బహుళ చతుర్దశి నాడు జరుపుకునే అతిపెద్ద పండుగ అని, శివపార్వతుల వివాహ దినంగా, పరమశివుడు లింగోద్భవుడైన రాత్రిగా, తాండవం చేసిన రాత్రిగా భావిస్తారని, మహాశివరాత్రి నాడు రాత్రంతా జాగరణ, ఉపవాసం ఉండి శివారాధన చేయడం వల్ల జ్ఞానం, ఆధ్యాత్మిక శక్తి పెరుగుతాయని, పరమశివుడు మరియు పార్వతి వివాహం చేసుకున్న రాత్రి, అలాగే పరమశివుడు పార్వతి దేవిని అర్ధ భాగంలో చేర్చుకున్న రాత్రి మహాశివరాత్రి అని పురాణాలు చెబుతున్నాయని, ఈ రాత్రి ప్రకృతిలో శక్తులు నిశ్చల స్థితిలో ఉంటాయని, అందుకే వెన్నుముక నిటారుగా ఉంచి ధ్యానం చేయడం వలన ఆధ్యాత్మికంగా ఎంతో మేలు జరుగుతుందని యోగ సంప్రదాయం చెబుతోందని దారపనేని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలు శివనామ స్మరణం తో మారుమోగుతాయని, ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలైన మిట్టపాలెం నారాయణస్వామి, భైరవ కోనకు భక్తులు ఆంధ్ర రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వచ్చి దర్శించుకుని శివపార్వతుల కృపకు పాత్రులవుతారని తెలిపారు.

# సంక్షేమం,అభివృద్ధి కి రాష్ట్ర బడ్జెట్ లో అధిక నిధులు కేటాయింపు మంచి పరిణామం.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. ఫిబ్రవరి 14.** : సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులకు రాష్ట్ర బడ్జెట్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం మంచి పరిణామమని భారతీయ జనతా పార్టీ పోడూరు మండల ఇన్చార్జ్, సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు కు అన్నదాత సుఖీభవకి 6 వేల 600 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి 4 వేల 581 కోట్లు, పాఠశాల విద్యకు 32 వేల 308 కోట్లు, ఉన్నత విద్యకు 2వేల 566 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు 9వేల 906 కోట్లు, పోలవరానికి 6,105 కోట్లు, నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు పెట్టగలిగితే 2027-28 నాటికి రాష్ట్రం మరింత ప్రగతి పదములో ముందుకు వెళ్తుందని అయన పేర్కొన్నారు.

# వక్త 2026 సత్తా చాటిన కేటీఆర్ స్కూల్ విద్యార్థులు



**కనిగిరి ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** జన విజ్ఞాన వేదిక నిర్వహించిన వక్త 2026 కార్యక్రమంలో కనిగిరి మండల స్థాయిలో 2వ మరియు 3వ స్థానాలలో కెటిఆర్ టెక్నో స్కూల్ విద్యార్థునులు అయిన అశ్విని మరియు భార్గవి లు నిలిచారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు. కేవలం చదువులోనే కాకుండా ఇటువంటి పోటీలలో కూడా తమ విద్యార్థులు ముందుండడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు నడిపించడంలో ఎప్పుడూ కెటిఆర్ స్కూల్ ముందంజలోనే ఉంటుందని స్కూలు ప్రిన్సిపల్ నారాయణ అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు స్కూలు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేసారు.

# మహాశివరాత్రి సందర్భంగా ముమ్మరంగా పారిశుధ్యం పనులు

## : సర్పంచ్ డి హుస్సేన్ బి. గుర్రప్ప



**శిరివెళ్ళ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల కేంద్రంలోని కోటపాడు గ్రామ పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు నిర్వహించినట్లు సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. ఫిబ్రవరి 15 ఆదివారం జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకున్నామన్నారు. వీధి వీధినా బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేసినట్లు తెలియజేశారు. పలు దుకాణం దారులు నివాస ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమంతో పాటు ఆర్థిక చైతన్యానికి కృషి చేస్తున్నట్లు గ్రామ ప్రజలు అందరూ అభివృద్ధి చెందితే గ్రామం వేగవంతంగా ప్రగతి పథంలో కొనసాగుతుందన్న అభిప్రాయాన్ని డి.గుర్రప్ప పేర్కొన్నారు.

# ఫార్మర్ వేర్హౌస్ గోడౌన్ సీజ్

## 5 కోట్ల ధాన్యం ప్రశ్నార్థకం.

## విలవిల్లాడుతున్న రైతన్నలు.



**శిరివెళ్ళ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఉన్నటువంటి పి పీ ఎస్ రాజ కమాల్ రూరల్ ఫార్మర్ వేర్హౌస్ గోదామును బ్యాంక్ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన గోదాములో సుమారు 5 కోట్ల విలువచేసే వరి ధాన్యం నిలువ ఉన్నదని ధాన్యం సంబంధించిన రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు పది రోజులుగా వేర్ హౌస్ గోదాంలో వెంటిలేషన్ లేకపోవడం పిచ్చికారి చేయకపోవడం చెదల పురుగులు బ్యాక్టీరియా దరిచేరకుండా నివారించే మాత్రలు వేయకపోవడం తదితర మెయిన్టెనెన్స్ సంరక్షణ పద్ధతులు అవలంబించకపోవడం పట్ల ధాన్యం నాణ్యత ప్రమాణాలు ఎక్కడ దెబ్బతింటాయోనని రైతన్నలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పురుగు పట్టి నాన్యత తగ్గి మద్దతు ధర అందకపోతే బాధ్యత ఎవరు వహిస్తారాని రైతులు ప్రశ్నించారు. బంగారు నగలు పొలాలు తాకట్టు పెట్టి అప్పులు చేసి పంటల సాగు చేసి ధాన్యాన్ని గోదాములో నిలువ చేస్తే యాల్లూరు కెనరా బ్యాంక్ మేనేజర్ మరియు పైస్థాయి బ్యాంక్ అధికారులు గోదాము యజమాని అప్పు ఉన్నాడని గోడౌన్లో ఉన్నటువంటి ధాన్యం ఏమవుతుందోనని ఆలోచించకుండా వ్యక్తిగత నోటీసులు ఇవ్వకుండా సీజ్ చేసిన తరువాత దండోరా మరియు నోటీసు సామాజిక మాధ్యమాలలో సోషల్ మీడియాలో సమాచారం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ గారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి గోదాములో ధాన్యం నిలువచేసిన రైతులకు వ్యక్తిగతంగా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా సీజ్ చేసిన బ్యాంక్ అధికారులతో చర్చించి ఐదు కోట్ల విలువ చేసే ధాన్యాన్ని కాపాడి ఆరుగాలం కష్టపడే రైతన్నలకు న్యాయం చేయాలని రైతులు పత్రికా ప్రకటనతో పాటు వ్యక్తిగతంగా వివరించారు.

# జి.కొండూరులో ఉచిత హై రిస్క్ప్రెగ్నెన్సీ స్క్రీనింగ్ హెల్త్ చెక్ అప్ వైద్య శిబిరం...!!

## గర్భిణీ స్త్రీల కొరకు ఉచితంగా ప్రత్యేక వైద్య శిబిరం..!!




**జి .కొండూరు:( ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** జి.కొండూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫిబ్రవరి 16 అనగా సోమవారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత హై రిస్క్ ప్రెగ్నెన్సీ స్క్రీనింగ్ వైద్య శిబిరం గర్భిణీ మహిళల కోసం శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వి .నాగమల్లేశ్వరరావు శనివారం విలేకరులకు తెలిపారు. అనురాగ్ హెల్త్ కేర్ మరియు విజయవాడలోని వి ప్రజ్ఞ విభాగం నందు శ్రీ వాసన సీతారావమ్మ అంజయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ఉచిత స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ ఎండీ.డాక్టర్ వాసన నాగమల్లేశ్వరరావు తెలిపారు. గర్భిణీలు ఎదుర్కొనే సమస్యలు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు మాతా శిశువు సురక్షితం గా ఉండేలా వారికి కావలసిన వైద్య సదుపాయాలు గురించి ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే నిపుణులైన వైద్య బృందం వారికి పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ ఎండీ.డాక్టర్ వాసన నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేసిన ఆర్టీవో కె శివప్రసాద్



**తాళ్లపూడి, ఫిబ్రవరి 14 ,ప్రజాజ్యోతి న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని తాళ్లపూడి ఆటో డ్రైవర్ల తో సమావేశం ఏర్పాటు చేసిన కొవ్వూరు రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అధికారులు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని కొవ్వూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే శివ ప్రసాద్ హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ ప్రయాణికులను ఎక్కించుకోరాదని అన్నారు. అంతే కాకుండా ఆటో డ్రైవర్ కు రెండు ప్రక్కల ప్యాసింజర్ల ను కూర్చో బెట్టుకోరాదని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ,ఫిట్నెస్ కలిగిఉండాలని అలాగే డ్రైవర్లకు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. అంతే కాకుండా మద్యం సేవించి వాహనాన్ని నడిపితే ఆటోలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు

# ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వసంత..!!





**జి .కొండూరు:( ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సమీక్షలు, పనితీరు అంచనాలే కాకుండా పార్టీకి దిశానిర్దేశం చేసే వ్యూహ రచనలకు, పార్టీ కోసం కట్టుబాటుతో ముందుకు సాగే వారికి ఈ సమావేశాలు ప్రోత్సాహంగా నిలుస్తున్నాయన్నారు. క్రమశిక్షణ, ఆత్మీయతతో ఐక్యత ధోరణితో తెలుగుదేశం అధిష్టానం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇది ఒక నూతన అధ్యాయమన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకులు, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాల గురించి తెలుసుకునేందుకు ఇటువంటికార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయం. ఇంతటి ఆత్మీయత పంచే నాయకులు, పార్టీతో పయనం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

# దామోదర సంజీవయ్య ఆశయాలతో సామాజిక న్యాయం సాధించాలి

## యానాది కుటుంబాలపై సమగ్ర సర్వే చేపట్టాలి -- జిల్లా కలెక్టర్

**బాపట్ల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

సామాజిక న్యాయం, సమానత్వం మరియు పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు దామోదర సంజీవయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, ఐ.ఏ.ఎస్., అన్నారు.మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనం తరం కలెక్టర్ మాట్లాడారు.1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లాలో జన్మించిన సంజీవయ్య సాధారణ కుటుంబంలో పుట్టి స్వీయ ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. కష్టపడి చదివి న్యాయవాదిగా స్థిరపడి, అనంతరం ప్రజాసేవలో ప్రవేశించి 1960--1962 మధ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. భారతదేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించిన ఆయన పదవీకాలంలో విద్య, వ్యవసాయం, ఉద్యోగావకాశాల విస్తరణతో పాటు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పలు కీలక




నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు.ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి పిల్లవాడిని తల్లిదండ్రులు ఓపికతో చదివించాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్య ద్వారానే వారి జీవన ప్రమాణాలు మెరుగై ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.జిల్లాలోని 20 మండలాల్లో ఉన్న యానాది కుటుంబాలపై సమగ్ర సర్వే చేపట్టాలని జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారిని కలెక్టర్ ఆదేశించారు. యానాది కుటుంబాల సంఖ్య, వారికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఉన్నాయా లేదా అనే వివరాలను పూర్తిగా సేకరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుబాటులోకి రావాలంటే ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్ఓ మరియు ఉప కలెక్టర్ లవన్న, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి, డ్వామా పీడీ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, డీఎస్‌డీఓ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు దేవరకొండ రాము, డాక్టర్ చారువా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే సంక్షేమం అభివృద్ధికి ఏపీకి ప్రత్యేక స్థానం

**హెల్తీ వెల్తీ హ్యాపీ ఇవి మూడే చంద్రబాబు నాయుడు గారి యొక్క ఏకైక లక్ష్యం**

**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడునారా లోకేష్ బాబుమంత్రిరాంప్రసాద్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని**

**రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో ప్రజలు హాయిగా ఉన్నందుకు ప్రసిద్ధిగాంచిన మురగ ముల్ల నందువల అమ్మాజీ బావాజీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు**

**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** సంక్షేమం అభివృద్ధి విషయంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జోడెడ్డుల సవారిగా ముందుకు తీసుకెళుతున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.. .శనివారం నాడు పెనుగొండ హజరత్ బాబా ఫక్రుద్దీన్ దర్గా యందు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గౌరవమంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలుగుదేశం ప్రభుత్వం పరిపా లనలో ప్రజలు హాయిగా సంతోషంగా ఉన్నందుకు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు గాజుల ఖాదర్బాషా ఆధ్వర్యంలో జరిపినారు.ఈ సందర్భంగా గాజుల ఖాదర భాష మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా 2024 జూన్ 12న ప్రమాణ స్వీకారం చేసినప్పటినుండి నేటి వరకు కూడా చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలు గుతున్నారని అన్నారు నూరుకు పైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు రాష్ట్రంలో కరెంటు కోతలు లేవు ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని తెలిపారు ప్రతినెలా ఒకటవ తేదీ ఇళ్ల వద్దకు వెళ్లి వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయ లుమంచంపై పడ్డవారికి 15000 రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం 64 లక్షల మందికి పైగా పెన్షన్ అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయులను భర్తీ చేసిన ఘనత మరియు పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 250కు పైగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు. రాయచోటి నియోజకవర్గం లో అన్న క్యాంటీన్లనందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం అందిస్తున్న ఘనత కూడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి దక్కుతుందిఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఆసిపుల్లా ఖాన్ టిడిపి సీనియర్ నాయకుడు ఆరిఫులా గుర్రాలయాకూబ్ షేక్ అతావుల్లా తదితరులు పాల్గొన్నారు



# మెడికల్ మాఫియాను అరికట్టాలి

**-- ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే సహించం**

**సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**

**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** రాయచోటి ప్రజల ఆరోగ్యాన్ని లాభాల కోసం బలిచేస్తున్న మెడికల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఔషధ కంపెనీలు కుమ్మక్కై అనవసర పరీక్షలు, అధిక బిల్లులు, అవసరం లేని శస్త్రచికిత్సలతో ప్రజలను దోచుకుంటున్నాయి. ఇది ఘోరమైన నేరం.ప్రభుత్వ ఆస్పత్రులను నిర్లక్ష్యం చేసి, ప్రైవేట్ వైద్య రంగానికి అనుకూల విధానాలు అమలు చేయడమే ఈ మాఫియా పెరుగుదలకు కారణం. ఆరోగ్యం ప్రజల మౌలిక హక్కు; దాన్ని వ్యాపారంగా మార్చడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోంది.

కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే:ప్రైవేట్ ఆస్పత్రులు--ల్యాబ్‌లపై కఠిన నియంత్రణలు అమలు చేయాలి.వైద్య సేవలు, మందుల ధరలకు స్పష్టమైన ధర నియంత్రణ తీసుకురావాలి.ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సిబ్బంది సంఖ్య పెంచాలి.మెడికల్ మాఫియాలో భాగస్వాములైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే మాఫియాను అరికట్టే వరకు సిపిఐ పోరాటం ఆగదు. ప్రజలంతా ఐక్యంగా ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, పట్టణ నాయకులు ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులకు ఈ బడ్జెట్ ఎటువంటి ప్రయోజనం కలిగించలేదు.

**వేతనాల పెంపుకు సరిపడా కేటాయింపులు పెంచలేదు**

**రాష్ట్రంలో పనిచేస్తున్న 50 లక్షల మంది షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్స్ కార్మికులకు ఈ బడ్జెట్ ఎటువంటి ప్రయోజనం కలిగించలేదు**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం 2026 2027 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం గత సంవత్సర బడ్జెట్ కంటే కేవలం పెరిగిన ధరలకు సరిపోను ఉన్నది. అదనంగా ఎటువంటి కేటాయింపులు లేవు. ఈ ప్రతిపాదిత బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం పెట్టే మొత్తం ఖర్చులో అప్పుల వాయిదాలకు మరియు అప్పుల మీద వడ్డీలకు రూపాయిలో 18 పైసల వంతు పోతోంది. ఉద్యోగులకు, కార్మికులకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.స్కీం వర్కర్లకు 5 సం॥లకొకసారి వేతన సవరణ జరగాల్సి ఉండగా ఈ బడ్జెట్లో కూడా వారి వేతనాల పెంపుకు సరిపడా కేటాయింపులు పెంచలేదు. స్కీం వర్కర్ల వేతనాల పెంపుకు కేటాయింపులు లేకపోవడంతో పాటు మధ్యాహ్న భోజనం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు మరియు ఐసిడిఎస్ పథకంలో భాగంగా పోషకాహారం కోసం కేటాయింపులు కూడా పెరగలేదు.రాష్ట్రంలో పనిచేస్తున్న 50 లక్షల మంది షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్స్ కార్మికులకు ఈ బడ్జెట్ ఎటువంటి ప్రయోజనం కలిగించలేదు. కనీసం 2006-2007 నుండి వారికి పెంచాల్సిన వేతనాలను ఇప్పటికైన పెంచుతామని కనీస ప్రస్తావన చేయలేదని, హమాలీలు, ప్రైవేటు రవాణా కార్మికులు ఎప్పటి నుండో తమకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలని కోరుతున్నప్పటికీ ఈ బడ్జెట్లో బోర్డు ఏర్పాటుకు సానుకూలత చూపలేదు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అమలుచేస్తామని ఎన్నికల ప్రణాళికలో చెప్పిన ప్రభుత్వం ఈ బడ్జెట్ సందర్భంగా కేవలం 9 పథకాలకు బదులుగా 4 పథకాలనే అమలుచేస్తామని ఇంతకు ముందు ప్రకటించిందని. కొత్త గ్రామీణ ఉపాధి హామి పథకానికి రాష్ట్రం తన వాటాగా అంతకు ముందు ఉన్న 10 శాతం బదులు ఇప్పుడు 40శాతం కేటాయించాల్సి వచ్చింది. ఇవి సరిపోను ఉపాధి కల్పించడానికి ఏ మాత్రం సరిపోదు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూస్తున్న 12 వ పిఆర్సిని ప్రభుత్వం తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించలేదు. ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎలు మరియు డిఆర్ల వాయిదాలు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయి. కొన్ని మాత్రమే చెల్లించి తాము ఏదో ఉద్యోగులకు మేలు చేసినట్లు చెపుతోంది. మోడీ ని, చంద్రబాబునాయుడిని పొగడటంతోనే బడ్జెట్ ప్రసంగంలో ఎక్కువ భాగం కొనసాగిందని తెలిపారు

## మార్కెట్ యార్డ్ ను సందర్శించిన చైర్మన్ ఇతర సభ్యులు



**ఫిబ్రవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ నందు ప్రభుత్వం రైతుల నుంచి గిట్టుబాటు ధరలకు టమోటాలు తీసుకొని 3కిలోలు 20 రూపాయలకు ప్రజలకు అమ్మకాలు జరిపే కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు,మార్కెట్ కమిటీ కార్యదర్శి రత్నరాజు,మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ఆయుష్ భవనానికి భూమి పూజ



**ఫిబ్రవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 50 లక్షల రూపాయలతో మంజూరైన ఆయుష్ భవనానికి భూమి పూజ చేసిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి,డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ,రాయలసీమ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కుమార్ బాబు,జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ ఆనంద్ బాబు,ఆసుపత్రి వైద్యులు,అధికారులు పాల్గొన్నారు. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సహకారంతో కేంద్ర నిధులు 50 లక్షల రూపాయలతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఆయుష్ హాస్పిటల్ మంజూరు కావడం జరిగింది.గతంలో జిల్లా ఆసుపత్రి నందే ఆయుష్ విభాగం అనేది ఉండేది.ఇప్పుడు అలోపతి,యునాని,హోమియోపతి వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక భవనం ఉండాలనే ఉద్దేశ్యంతో ఆయుష్ హాస్పిటల్ ని మంచి సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలియజేశారు.

## హాస్టల్ స్థలములో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించవద్దని రౌండ్ టేబుల్ సమావేశం



**బుట్టాయగూడెం ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):-** హాస్టల్ స్థలములో వ్యాపార భవనాలు కట్టడం ఐటిడిఏ అధికారులకు సరైన పద్ధతి కాదని పిడిఎస్యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహన్ విమర్శించారు.బుట్టాయగూడెం ఎస్ టి బాయ్స్ కాలేజీ హాస్టల్ స్థలములో షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు నిర్మించవద్దు అని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ అధ్యక్షతన శనివారం బుట్టాయగూడెం లోని పిఆర్ భవనం నందు విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహన్ మాట్లాడుతూ బుట్టాయగూడెం గిరిజన బాయ్స్ హాస్టల్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు నిర్మాణం చెయ్యవద్దని అన్నారు.హాస్టల్ స్థలములో వ్యాపార భవనాలు నిర్మాణం చేయడం ఐటిడి ఏ అధికారులకు సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె లెనిన్ మాట్లాడుతూ నాలుగు కిలోమీటర్ల దూరంలో మాకు కొత్త హాస్టల్ వద్దు అన్నా ఐటిడిఏ పివో విద్యార్థుల బాధను పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.అధికారులు గిరిజన విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు.పి వై ఎల్ నాయకులు తగరం బాబురావు మాట్లాడుతూ ఐటిడిఎ అధికారులు హాస్టల్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.పివైఎల్ నాయకులు ఈ భూషణం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అందుగుల ఫ్రాన్సిస్ హాస్టల్ స్థలములోని కొత్త హాస్టల్ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఐటిడిఏ అధికారులను ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు బి అమూల్య, డి నాగేంద్ర,ఎం యువరాజ్,వి నరేంద్ర, కె నాని,కె సతీష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం జరగకుండా బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలి.,: డి గుర్రప్ప.



**శిరివెళ్ళ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల పి పీ ఎస్ రాజ్ కమల్ వేర్ హౌస్ గోదాములో నిలువచేసిన రైతులు నష్టపోకుండా యాలూరు కెనరా బ్యాంక్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోటపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త యువ రైతు అయినటువంటి డి గుర్రప్ప శనివారం విలేకరులతో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శిరివెళ్ల మెట్ట వద్ద గల తన వ్యక్తిగత ఆఫీసులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోదాము సీజ్ చేసిన బ్యాంక్ అధికారులు గోడౌన్లో ఉన్నటువంటి ధాన్యం నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా పురుగులు వైరస్ల బారిన పడకుండా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొందరు రైతులు 200 నుండి 500 కు పైగా స్టాకు పెట్టుకున్నారని మరికొందరు చిన్న సన్నకారు ఎస్సి ఎస్టీ బడుగు బలహీన పేద మధ్యతరగతి పేద రైతులు గోదాములో ధాన్యం నిలువ చేసుకున్నారని తెలిపారు. పేద రైతులు నష్టపోకుండా బ్యాంక్ అధికారులతో పాటు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మాధవరెడ్డి, మధు ఇతర రైతులు పాల్గొన్నారు.

## " నాకు పుట్టినవాళ్లే.నా వారసులనుకొను,



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** నా ఉద్యమాన్ని,నా ఉద్యమరథాన్ని ,ముందుకు తీసుకెళ్ళే వారే నానిజమైన,వారసులు అని-- బోధిసత్వ బాబాసాహెబ్ డా!! అంబేద్కర్ పేర్కొన్నారు అని, బౌద్ధ మత వ్యాప్తికి ,ప్రచారం అత్యంత అవసరం అని BSI జిల్లా అధ్యక్షులు కుశల రత్నబోధి పేర్కొన్నారు. దానిలో భాగంగా ఫిబ్రవరి 14, శనివారం సాయంకాలం కాట్రేనికోన మండలం గేటు సెంటర్ లో ఉన్న డా.అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక చైతన్య కార్యకర్త గెల్లా రాజేంద్ర ఆధ్వర్యంలో TBSI ఫ్రీ కాలెండర్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్వాధులు బీర అంబేద్కర్, గిడ్డి రత్నశ్రీ, దడాల భైరవమూర్తి, గజిని, కుంచే మోహన్, యాళ్ల దుర్గా ప్రసాద్, జొన్నాడ దొరబాబు, కొండిపర్తి వెంకటరమణ, జొన్నాడ హాసిని తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.



**జడ్జి మురళీ గంగాధర రావు**

**చింతూరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రంపచోడవరం జిల్లా జడ్జి యం. మురళీ గంగాధర్ రావు పేర్కొన్నారు. చింతూరులోని గిరిజన బాలిక ఉన్నత పాఠశాలలో వారం సాయంత్రం వివిధ చట్టాలపై అవగాహన కల్పించడానికి మండల న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన న్యాయ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మురళీగంగాధర్ రావు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం, అక్షరాస్యత, బాల కార్మిక వ్యవస్థ, గృహహింస తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చింతూరు ఎస్సై రమేష్, మండల న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు ఇల్లా చిన్నారెడ్డి, మడివి రవితేజ, ధర్మల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కబడ్డీ టోర్నమెంట్...




**హోళగుంద, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి న్యూస్ –** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో నేటి నుండి స్వామి వివేకానంద కబడ్డీ ఓపెన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు రారావి సిద్దు,తరుణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.30000/- రూపాయలు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈ గోవిందు గౌడ్, రెండవ బహుమతి రూ.20000/- వందవాగలి గ్రామ సర్పంచ్ శేషప్ప, ఎండి హళ్లి గ్రామ సర్పంచ్ సుధాకర్, మూడవ బహుమతి రూ.10000/- రూపాయలు టిడిపి సీనియర్ నాయకులు ఎన్.సి.శివ ప్రకాష్ అందిస్తారని తెలిపారు.ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక తేరు బజారు నందు టోర్నమెంట్ ప్రారంభమవుతుందని తెలిపారు.

## శివరాత్రి ఏర్పాట్ల పరిశీలించిన ఏ ఎస్ పి. బొడ్డు హేమంత్ ips



**చింతూరు ఫిబ్రవరి16 ప్రజా జ్యోతి :** మహాశివరాత్రి సందర్భంగా చట్టి గ్రామంలోని గాదె రామలింగేశ్వర స్వామి ఆలయం లో జరుగుతున్న ఏర్పాట్లను చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ కుమార్ శుక్రవారం సాయంత్రం పరిశీలన చేశారు. మహారాశివరాత్రి సందర్భంగా ఇటు ఆంధ్ర, ఆటో చతిస్గడ్ రాష్ట్రం నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏ విధమైన ఏర్పాట్లు చేస్తున్నారనే విషయమై ఆలయ కమిటీని అడిగి తెలుసుకున్నారు. అలాగే చింతూరు ఎస్సై రమేష్ ను జాతీయ రహదారి 30 పై ట్రాఫిక్ నియంత్రణ ఎలా నిర్వహించాల్సింది సూచనలు ఇచ్చారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.

# కూటమి నాయకుల సంబరాలు



**ఫిబ్రవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గానికి యునాని మెడికల్ కళాశాల 70 కోట్ల రూపాయలతో మంజూరు అయినందున ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశానుసారం నేడు ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకు కట్ చేసి సంబరాలు జరిపిన కూటమి ప్రభుత్వ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్, ప్రొద్దుటూరు మండలం అధ్యక్షుడు పేట చంద్రశేఖర్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీవుల్లా, భాజాపా కడప జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి,జనసేన సుంకర మురళీ,మంచి శివకుమార్,టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధులు ఘంటసాల వెంకటేశ్వర్లు,చరణ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుత్తి పట్టణంలో వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిజాముద్దీన్ మరియు షేక్షావలి జన్మదిన వేడుకలు



**గుత్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సమావేశమై ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న ఇద్దరు విలేకరులు జన్మదిన వేడుకలు ఆర్ఎంపీ బంగ్లాలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం గద్దల మస్తాను మరియు గోవిందరాజులు మరియు తన్నీరు శ్రీనివాసులు బాబి సీనియర్ రిపోర్టుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జోన్ లిస్టు అంతా ఐక్యంగా ఉండి ప్రతి ఒక్కరూ నిజము మరియు షేక్షావలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నెల తర్వాత మరి మరల కలవడం ఆనందంగా ఉందని ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణంలోని సీనియర్ రిపోర్టర్లు మరియు జూనియర్ రిపోర్టర్లు పాల్గొని నిజాముద్దీన్ కు మరియు షేక్షావలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తెలపడం జరిగింది

# కుమారుస్వామి ఆలయాన్ని సందర్శించిన అధికారులు

### శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష -- భక్తులకు సౌకర్యాల కల్పనకు సూచనలు



**కూనవరం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**కూనవరం మండల పరిధిలోని కుమారుస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రమణ్య స్వామి వారిని శనివారం చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్, కూనవరం ఎమ్మార్వో ధర్మేంద్ర, ఎస్సై బి. రామకృష్ణలు సందర్శించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారు ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్లను క్రమబద్ధీకరించాలని సూచించారు. రద్దీ నియంత్రణకు అదనపు సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్ విషయంలో ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఎస్సై బి. రామకృష్ణ కోరారు. ఆలయం పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులకు తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఎమ్మార్వో ధర్మేంద్ర కమిటీకి దిశానిర్దేశం చేశారు.శివరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, పోలీసు మరియు రెవెన్యూ శాఖల నుండి పూర్తి సహకారం అందిస్తామని ఏఎస్పీ బొడ్డు హేమంత్ తెలిపారు.

# మీ త్యాగాలు మరవం!

### అమర వీరులకు ఘన నివాళులు అర్పించిన ఇస్లాంపురం ఉర్దూ హైస్కూల్ విద్యార్థులు.



**ఫిబ్రవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పుల్వామా ఉగ్ర దాడి లో అసువులు బాసిన వీరజవాన్ ల త్యాగాలను ఈ భారతావని ఎన్నడూ మరవదని.. సైనికులు దేశ సేవలో తమ ప్రాణాలను కూడా త్యాగాలను చేయడం నిజమైన దేశభక్తి కి నిదర్శనం అని జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుల్వామా ఉగ్ర దాడి వలన 40 మంది వీర జవాన్లులను భరతమాత పోగొట్టుకున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి చర్యల పై తీవ్రంగా ఖండించారు. ఇది పిరికిపందల చర్య గా అభివర్ణించారు. భారతీయులైన మనమందరం దేశ సేవకై, దేశ రక్షణకై భవిష్యత్తులో విద్యార్థులు సైనికులు గా దేశానికి సేవ చేయాలని కోరారు. అమరులైన సైనికుల చిత్రపటానికి పూల మాల వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన నివాళులు సెల్యూట్ చేసి అమరవీరులు అమర్ రహే అని నిందించారు.

# తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి ఘనంగా

### సామాన్యులకు, బడుగు బలహీన వర్గాలకు పోలీస్ యంత్రాంగం భరోసాగా ఉండాలి --జిల్లా ఎస్పీ

**బాపట్ల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి స్వయంకృషితో దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన సంజీవయ్య గారి జీవితం ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యువతకు ఆదర్శమని అన్నారు. 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు



గ్రామంలో జన్మించిన ఆయన విద్యాభ్యాసంలోనే ప్రతిభ కనబరిచి, అనంతరం న్యాయవిద్యను అభ్యసించి ప్రజాసేవలోకి అడుగుపెట్టారని తెలిపారు.కేవలం 38 ఏళ్ల పిన్న వయసులోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా, దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన భూసంస్కరణలు, సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ వంటి నిర్ణయాలు నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కార్మికుల సంక్షేమానికి అనేక చట్టాలు తీసుకువచ్చారని, రెండు పర్యాయాలు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి నిస్వార్థ రాజకీయ నాయకుడిగా నిలిచారని ఎస్పీ పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో పోలీస్ యంత్రాంగం కూడా సామాన్య ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ సీఐ జి. నారాయణ, సోషల్ మీడియా సీఐ డి. సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రెక్కల కష్టం దుమ్ముపాలు.. నోటికాడ కూడును దూరం చేస్తున్న హైవే దుమ్ము!

### మేము సాగు చేస్తున్నది పంటనా లేక దుమ్ము కుప్పలనా.. అని రైతులు కన్నీటితో ప్రశ్నిస్తున్నారు.

### నీళ్లు చల్లమంటే 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తున్న అధికారులు!



**ఫిబ్రవరి.. 14..(?జీలుగుమిల్లి/ ప్రజాజ్యోతి) :** అభివృద్ధి పేరిట సాగుతున్న జాతీయ రహదారి నిర్మాణం అటు ప్రయాణికులకు శాపంగా, ఇటు రైతులకు ప్రాణసంకటంగా మారింది.జీలుగుమిల్లి మండల కేంద్రం నుండి పోలవరం వరకు జరుగుతున్న నేషనల్ హైవే పనుల వల్ల రేగుతున్న దుమ్ము, రోడ్డుకు ఇరుపక్కల ఉన్న వందలాది ఎకరాల పంటలను నాశనం చేస్తోంది. అధికారుల నిర్లక్ష్యంపై రైతులు మండిపడుతున్నారు

**దుమ్ములో పంటలు.. దిగుబడిపై దెబ్బ.**

నిర్మాణ పనుల కారణంగా భారీ వాహనాలు తిరుగుతుండటంతో గాలిలోకి లేస్తున్న దుమ్ము మేఘంలా మారి పొలాలను కప్పేస్తోంది.ముఖ్యంగా వరి, మిర్చి, పొగాకు వంటి వాణిజ్య పంటల ఆకులపై మందపాటి దుమ్ము పొర పేరుకుపోవడంతో పంట ఎదుగుదల ఆగిపోయింది. "రెక్కాడించి సాగు చేసిన పంట కళ్లముందే నాశనమవుతుంటే గుండె తరుక్కుపోతోంది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రూల్స్ ఉన్నా..అమలు సున్నా.**

జాతీయ రహదారుల నిర్మాణ సమయంలో దుమ్ము లేవకుండా నిరంతరం నీటిని చల్లాలనే నిబంధన ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్లు లాభాల వేటలో పడి దీనిని విస్మరిస్తున్నారు.

**రైతుల డిమాండ్:** రోజుకు కనీసం 3 నుండి 4 సార్లు వాటర్ ట్యాంకర్లతో రహదారిని తడపాలి.

**స్పందన కరువు:** ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా, అప్పుడల్లా ఒకసారి వాటర్ ట్యాంక్ తో రోడ్డుని తడుపుతున్నారు మిగతా రోజులు గాలికి వదిలేస్తున్నారు పరిస్థితిలో మార్పు లేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**హెచ్చరిక:** నిర్మాణ సంస్థ మొండివైఖరి వీడకపోతే, పనులను అడ్డుకుంటామని, రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలుపుతామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి తక్షణమే నీటిని చల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ సుంకవల్లి సాయి, ఏఎంసీ డైరెక్టర్ గద్దె సుబ్రహ్మణ్యం, కోలా ధర్మరాజు, కుందేటి సురేష్, తదితరు రైతులు పాల్గొన్నారు.

# సొంత గడ్డ రుణం తీర్చుకుంటున్న మంత్రి సత్యకుమార్!

### ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కళాశాల మంజూరు!



**ఫిబ్రవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కళాశాల మంజూరు చేయించి తన సొంత గడ్డ రుణం తీర్చుకున్నారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈసీ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి రూ.70 కోట్ల వ్యయంతో యునాని మెడికల్ కళాశాల మంజూరు అయిందని, ఈ కళాశాల మంజూరుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతరం కృషి చేసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు. ఒకవైపు ఎన్నికల్లో తాను గెలుపొందిన ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూనే మరోవైపు తన స్వస్థలమైన ప్రొద్దుటూరును విస్మరించకుండా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో యునాని మెడికల్ కళాశాల మంజూరు కోసం ఆయన శ్రమించారన్నారు. సొంత గడ్డ అభివృద్ధి పట్ల ఆయన నిబద్ధతకు ఇది నిదర్శనమని కొనియాడారు. ఈ ప్రాంతంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, తాము కలసి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు కోరామని, ఈ విషయమై ఆయన తీవ్రంగా కృషి చేశారని, కాని రాష్ట్రంలో ప్రస్తుతం వైద్య కళాశాలలు ఎక్కువగా ఉన్నాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దాని స్థానంలో యునానీ కళాశాలను మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా కళాశాల మంజూరు చేసినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య మంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదములు తెలియజేశారని, ఈ యునాని మెడికల్ కళాశాల ద్వారా ప్రాంతంలో వైద్య విద్యా అవకాశాలు విస్తరించి, ప్రొద్దుటూరు అభివృద్ధికి కొత్త దశ ప్రారంభం కానుందని అన్నారు. యునానీ కళాశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంజూరుకు కృషి చేసిన మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పట్టిసీమ భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

### గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భక్తులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి.

### అధికారులు నిర్ణయించిన, రక్షణ కవచాలు ఉన్న సురక్షిత ప్రాంతాల్లోనే స్నానాలు చేయాలని ఆమె కోరారు.





**ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి/పోలవరం ప్రతినిధి ):**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పట్టిసీమ శ్రీ వీరభద్రస్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్న భక్తులందరికీ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

**స్వామివారి ఆశీస్సులు అందరికీ కలగాలి...**గోదావరి నదీ తీరాన వెలసిన స్వయంభూ వీరభద్రస్వామి వారి ఆశీస్సులతో భక్తజనులందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు.ఈ పవిత్రమైన రోజున శివనామస్మరణతో పట్టిసీమ క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందని ఆమె పేర్కొన్నారు.

**భక్తులకు కీలక సూచనలు:** ఉత్సవాలకు భారీగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం మరియు భద్రత దృష్ట్యా ఆమె పలు సూచనలు చేశారు.

**సురక్షిత స్నానాలు:** గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాల్లోనే స్నానాలు చేయాలని కోరారు.

**పోలీసులకు సహకారం:** రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, భక్తులందరూ పోలీసుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రశాంత దర్శనం:** ఎటువంటి తోపులాటలకు తావు లేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని ఆమె కోరారు.

?"భక్తులందరికీ ఆ పరమశివుని కృపాకటాక్షాలు మెండుగా లభించాలని, ఈ శివరాత్రి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను.

# అంతా మా ఇష్టం..!
# బాధ్యతను మరిచిన అంగన్వాడీ టీచర్లు

రెండో శనివారం పేరుతో సేవలు నిలిపివేత


అంగన్వాడి సెంటర్లు 12 గంటలు అవుతున్న తాళాలు


చిన్నారులపై భౌతిక దాడుల పట్ల బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు

మాకు యూనియన్ వున్నది... ఎవరికి భయపడేది లేదు... అధికారినిలు అంతా నా చేతుల్లో కీలుబొమ్మలే.... అంతా మా ఇష్టం అనుకున్నట్లు

జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు







**ప్యాపిలి:ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** స్థానిక పట్టణానికి చెందిన అంగన్వాడి సెంటర్లు తనిఖీలు చేయగా ఏకంగా సెంటర్లకే తాళాలు వేసేసారు. పిల్లలకు రోజు అందాల్సిన ఆహారం అందక ఆకలితో అలమటించే పరిస్థితి తలెత్తడం వెనుక అంగన్వాడి సెంటర్ నే బంద్ చేసి తాళాలు వేయడమే.పట్టణంలోని సెంటర్లో అంగన్వాడి టీచర్ తో పాటు ఆయాలు పనిచేస్తున్నారు. సెంటర్లను నిర్లక్ష్యంగా నడుపుతున్నారన్న విమర్శలు కాలనీలో వాసులు వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు సెంటర్ కు వచ్చి పిల్లల బాగోగులు చూస్తారో ఎప్పుడు బంద్ చేస్తారో వారికి తెలియని పరిస్థితి ఉంది. శనివారం ఏకంగా 12 గంటలకి సెంటర్ కు తాళాలు వేసి పిల్లలకు పౌష్టికాహారం అందకుండా వారి కడుపులు మార్చేశారు. ప్రతి అంగన్వాడి సెంటర్ ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహిం చాల్సి ఉంటుంది. పిల్లలు కూడా వారి పెట్టే భయాందోళనలకు భౌతిక దాడులకు జెడిసి సెంటర్కు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పట్టుమని పదిమంది పిల్లలు కూడా లేరనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**పౌష్టికాహారం బహిరంగంగా నల్ల బజారుకు తరలింపు?..**పిల్లలు తక్కువ శాతం ఉన్న ఎక్కువ మందిని చూపించి భారీ ఎత్తున పౌష్టికాహారం కూడా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. సెంటర్లకు వచ్చే బియ్యం, నూనె, పాలు, గుడ్లు తో పటు వివిధ పౌష్టికాహారాలు ఆ కాలనీ వాసుల సమక్షంలోనే ఫిఫ్టీ రూపంలో ఆ సెంటర్లో పనిచేసున్న ఆ ఇద్దరు మేడమ్ లు పంచుకుంటున్నారన్న విమర్శలు ఆ ప్రాంతవాసులు బహిరంగంగా పేర్కొనడం విశేషం.

**వారి నిర్లక్ష్యమే పిల్లల హాజరు శాతం తగ్గిందా..**సెంటర్లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్, ఆయా నిర్లక్ష్యం వారి పనితీరు వల్లే పిల్లల హాజరు శాతం తగ్గుతోందన్న విమర్శలు ఆ ప్రాంతవాసుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఐసిడిఎస్ నిబంధనలు మేరకు సమయపాలనకు సెంటర్ తెరుచుకొని పిల్లల ఆలనా పాలనను సరిగ్గా చూసుకుంటే పిల్లల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.సాక్షాత్తు ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించే కోట్ల ఇలాకాలో సెంటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం పలువురిని ఆందోళనకు గురిచేస్తోంది. డోన్ నియోజకవర్గంప ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్న పలు సెంటర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## శివరాత్రి మహోత్సవాల్లో ప్రత్యేక ఏర్పాట్లు,ఈవో కె,గిరి కృష్ణ వెల్లడి.

40 సంవత్సరాల తర్వాత వైభవంగామోత కారులచే స్వామి అమ్మవార్ల గ్రామ ఉత్సవం..





**ముత్తుకూరు ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి )** కృష్ణపట్నం గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోగల శ్రీ కామాక్షి దేవి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ప్రత్యేకించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని కృష్ణపట్నం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయాల ఈ వో కే, గిరి కృష్ణ వెల్లడించారు, శనివారం సాయంత్రం సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఆలయాలు ఈఓ గిరి కృష్ణ మాట్లాడుతూ 15 16 17 తారీకుల్లో మూడు రోజులపాటు జరిగేటువంటి మహాశివ రాత్రి మహోత్సవాలకు స్థానికులే కాకుండా సుదీర్ఘ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో సుమారు 15 వేల మంది పైగా భకు లు వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వసతి ఏర్పాట్లు దేవస్థానం చేసిందని ఆయన తెలిపారు, మొబైల్ టాబ్లెట్లు, 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా వైద్య సదుపాయం, ఐదు మంచినీటి సింటెక్స్ ట్యాంకర్లు సీసీ కెమెరాలు ఏర్పాటు జరిగిందన్నారు, అదేవిధంగా భద్రతాపరంగా పోలీస్ శాఖ బందోబస్తు నిర్వహిస్తుందని తెలియజేశారు, స్వామిని దర్శించుకునే సమయంలో క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులకు వాటర్ ప్యాకెట్స్, బాటిల్స్, మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్స్ అందజేయటం జరుగుతుందని ఈవో తెలియజేశారు, ఈ నెల నాలుగో తారీఖున ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన కోఆర్డినేషన్ సమావేశం జరిగిందని దాని ప్రకారం అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ శివరాత్రి మహోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను చేశామని ఆయన పేర్కొన్నారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా 40 సంవత్సరాల తర్వాత స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం పగటి పూట మోత కారు లుచే నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఏటా స్వామి వారి గ్రామోత్సవం రాత్రి ఒంటి గంట తర్వాత నిర్వహి ంచడం జరిగేదని ఈసారి భక్తులకు స్వామిని ప్రతి ఒక్కరు కనుల పండుగగా దర్శించుకునే విధంగా పగలు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర అంగరంగ వైభవంగా గ్రామోత్సవం చేయటం జరుగుతుందని ఆయన అన్నారు, భక్తులు సౌకర్యాల విషయంలో ఎన్నో విమర్శలు తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లను దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిందని వెల్లడించారు ప్రత్యేకించి మొబైల్ టాయిలెట్లు 14 ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దేశ్వర స్వామి ఆలయం వద్ద కొన్ని అలాగే శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో అక్కడ మరికొన్ని ఏర్పాటు చేశామని తెలిపారు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో శివరాత్రి మహోత్సవాలు జరగనున్నాయని ఈఓ పేర్కొన్నారు, ఆదాని కృష్ణపట్నం పోర్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో దేవస్థానం వారితో కలిపి భారీ అన్నదాన కార్యక్రమం 7:00 నుంచి మొదలవుతుంద నీ అదేవిధంగా వారి సహకారంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ని కూడా ఈసారి భారీ ఎత్తున ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు, మరియు స్వామివారి ఉత్సవంతో ప్రత్యేకించి గుస్సాడీ, నాట్య విన్యాసాలు, ముంబై దూల్తాషా, విన్యాసాలు బటర్ఫ్లై అనే కొత్త ఒక విన్యాసాన్ని స్వామివారి గ్రామోత్సవంతో పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఇవన్నీ స్వామి ఉత్సవంలో వైభవంగా ముందుకు నడిపించడానికి వెళ్తుంటాయని స్వామివారు వెనక వస్తూ ఉంటార ని ఈవో తెలియజేశారు, స్వామి దర్శనానికి వచ్చేటువంటి భక్తులకు వాహనాల పార్కింగ్ ప్రదేశము ఊరి చివర ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు సహకరించాలని ఈవో గిరి కృష్ణ కోరారు. మహాశివరాత్రి మహోత్సవాలకు స్థానిక ప్రజలే కాక ఇతర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామి వారి ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 12వ పిఆర్సీ నిధుల ఊసే లేని బడ్జెట్

– యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ విమర్శ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** 12వ పిఆర్సీ చెల్లింపుల కోసం బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని, 12వ పిఆర్సీ పై కనీస ప్రస్తావన చేయకపోవడం పట్ల యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు 2026 –27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని, ఈ బడ్జెట్లో ఉద్యోగులకు 1100 కోట్ల బకాయిలు చెల్లించామని, కాగిత రహిత పెన్షన్ తీసుకురానున్నామని, ఇహెచ్ఎస్ కమిటీ వేశామని, మహిళలకు శిశు సంరక్షణ సెలవులు ఇచ్చామని గొప్పగా చెప్పారని, కానీ ఇంకా చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలకోసం ఎలాంటి నిధులు కేటాయింపు చేయలేదని విమర్శించారు. 12వ పిఆర్సీ కమిషన్ చైర్మన్ నియామకం గురించి గానీ, దానికి సంబంధించిన నిధులు, నాలుగు డీఏ ల గురించి బడ్జెట్ లో కేటాయింపులు గానీ ప్రసంగం లో ఎక్కడ ప్రస్తావించకపోవడాన్ని తీవ్రంగా నిరసి స్తున్నా మని ఆయన పేర్కొన్నా రు. 12వ పిఆర్సీచైర్మన్, నాలుగు డిఏలు, ఇతర బకాయిల చెల్లింపులపై ఈ బడ్జెట్ లో కేటాయింపు లేకపోతే మరో బడ్జెట్ వరకు ఎదురుచూడాల్సిందేనా అని ఆయన ప్రశ్నిం చారు .12వ పిఆర్సీ గడువు పూర్తయి సుమారుగా మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంతవరకు చైర్మన్ నియామకం గురించి కూడా మాట్లాడకపోవడం పట్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర వ్యతిరేకత ఉన్నారని ,ఈ విషయం ప్రభుత్వం గుర్తించకపోతే భవిష్యత్తులో తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. పాఠశాల విద్యా రంగానికి సంబంధించి 3,32, 325 కోట్ల బడ్జెట్ లో 32,308 కోట్లు అంటే 9.72 శాతం మాత్రమే కేటాయింపులు చేశారని, గత సంవత్సరం బడ్జెట్ కంటే 0.14% తక్కువ కేటాయింపులు చేయడం ద్వారా ప్రభుత్వ విద్య పట్ల ప్రభుత్వానికి మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి రాష్ట్ర బడ్జెట్లలో 30% నిధులు కేటాయించాలని కొఠారి చెప్పిన సిఫార్సులను ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులకు ఎలాంటి సారూప్యత లేకపోవడం పట్ల ఆయన తీవ్ర నిరసన తెలియజేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం, మనబడి మన భవిష్యత్తు కోసం కేటాయింపు నిధులు కూడా గతం కంటే తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12వ పిఆర్సీ చైర్మన్ నియమించాలని, నాలుగు డిఏలు, ఇతర బకాయిలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం 20% నిధులు కేటాయించే విధంగా సవరణ చేయాలని ఆయన కోరారు.

## చాళుక్యుల కళా వైభవం..
## కుమారస్వామి గుట్ట ఆధ్యాత్మిక సౌరభం!




**కూనవరం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** చరిత్రకు సాక్ష్యంగా, ఆధ్యాత్మికతకు నిల యంగా నిలుస్తోంది పోలవరం జిల్లా, కూనవరం మండలం మర్రిగూడెం లోని పురాతన కుమారస్వామి గుట్ట. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం నేటికీ భక్తుల పాలిట కల్పవల్లిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది.తూర్పు చాళుక్యుల నిర్మాణ చాతుర్యంసుమారు 1100 ఏళ్ల క్రితం, అంటే 9–10వ శతాబ్దాల కాలంలో తూర్పు చాళుక్య రాజులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. తూర్పు గోదావరి జిల్లాలోని ప్రసిద్ధ బిక్కవోలు సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నిర్మాణ శైలిని పోలి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ఆ కాలపు రాతి శిల్పకళ, అద్భుతమైన కట్టడాలు అప్పటి రాజుల భక్తికి, కళాభిమానానికి నిలువుటద్దంగా నిలుస్తున్నాయి.


**ఆసక్తికరం.. వల్లీ సుబ్రహ్మణ్యేశ్వరుల ప్రేమాయణం**ఈ క్షేత్రం శ్రీవల్లీ – సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అపురూప వివాహ గాథకు ప్రతీకగా నిలుస్తోంది. పురాణాల ప్రకారం:వల్లి జననం: ఒక ఋషి పుత్రికగా జన్మించి, జింక రూపంలో పెరిగి, గిరిజన వేటగాడికి దొరికిన చిన్నారి వల్లి. గిరిజన తెగలో అత్యంత సౌందర్యవతిగా ఆమె పెరిగింది.

**స్వామివారి వేషధారణ:** వల్లిపై మోహంతో సుబ్రహ్మణ్య స్వామి వేటగాడి రూపంలో ఆమెను చేరుకున్నారు.

**వినాయకుని వ్యూహం:** వల్లిని తన సోదరుడి చెంతకు చేర్చేందుకు వినాయకుడు గజరాజు (ఏనుగు) రూపంలో వచ్చి ఆమెను భయపెట్టగా, భయంతో వేటగాడిని (సుబ్రహ్మణ్యుడిని) ఆశ్రయించింది వల్లి.నిజరూప దర్శనం: ఆ తరుణంలో స్వామి తన నిజరూపాన్ని చూపి, వల్లిని వివాహం చేసుకున్నారని కథనం. ఈ అపురూప ఘట్టం భక్తులను ఎంతగానో అలరిస్తుంది.వైభవంగా ఉత్సవాలుప్రస్తుతం ఈ ఆలయం ధర్మకర్తలు, దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతోంది. ప్రతి ఏటా మహా శివరాత్రి వేడుకలతో పాటు, స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. పండుగ రోజుల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.చారిత్రక సంపదను కాపాడుకుంటూ, ఆధ్యాత్మిక మార్గంలో పయనించేందుకు ఈ కుమారస్వామి గుట్ట ఒక ప్రశస్తమైన వేదికగా నిలుస్తోంది.సేకరణ : డా. ఎం. వి కాశేశ్వరరావు, ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ ,మర్రిగూడెం.

## కమలాపురం నగర పరిధిలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం

– స్పీడ్ బ్రేకర్లు లేక ప్రమాదాల పెరుగుదల



**ఫిబ్రవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైయస్సార్ కడప జిల్లా, కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, పాఠశాలలు మరియు జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల వాహనాలు అధిక వేగంతో దూసుకుపోతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అదేవిధంగా, పట్టణంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడం గమనార్హం. కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల దొంగతనాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు మరియు ఇతర సంఘటనలను గుర్తించడం కష్టమవుతోంది. దీంతో ప్రజల్లో భద్రతపై ఆందోళన నెలకొంది.పట్టణ ప్రజలు మరియు వ్యాపార వర్గాలు అధికారులు వెంటనే స్పందించి ప్రధాన కూడళ్ల వద్ద మరియు ప్రమాదకర ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. పనిచేయని సీసీ కెమెరాలను మరమ్మత్తు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలి. అవసరమైతే కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రజల ప్రాణ, భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రమాదాలను నివారించాలని కమలాపురం ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అదానీ ఫౌండేషన్ సహకారంతో మంచినీటి కొళాయిలు ఏర్పాటు, రాగాల....



**ముత్తుకూరు ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి) :** కృష్ణపట్నం పోర్ట్ అదాని ఫౌండేషన్ సహకారంతో కృష్ణపట్నం గ్రామంలో అవసరమైన గృహాలకు మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని స్థానిక టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ శనివారం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ ఆదాని ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధులు సహకారంతో కృష్ణపట్నం గ్రామం పంచాయతీలోని రాంనగర్, అరకట్టపాలెం, గ్రామాలలో ఇప్పటికే సుమారు 250 మంచినీటి కొళాయిలను గృహాలకు ఏర్పాటు చేయడం జరిగిందని మరో 50 కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని అన్నారు,అదేవిధంగా కృష్ణపట్నం గ్రామంలో మరో 300 గృహాలకు కుళాయిలను ఏర్పాటు చేయాల్సి ఉందని త్వరలోనే ఆయా పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని శివకృష్ణ వెల్లడించారు

## వాలెంటైన్స్ డే విషాదం

గండికోట యాత్రలో లారీ ఢీకొని కేరళ యువతి మృతి!




**ఫిబ్రవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగర శివారు ఆలంఖాన్ పల్లె సర్కిల్ వద్ద వాలెంటైన్స్ డే నాడు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తిరుపతి నుండి గండికోటకు బైక్పై వెళ్తున్న ప్రేమజంటను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కేరళకు చెందిన సిరినా అనే యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె ప్రియుడు గాయపడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్కు తరలించారు. కడప టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బడ్జెట్ లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు

డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం 2026- 2027 లో నిరుద్యోగ యువతీ యువకులకు అన్యాయం జరిగిందని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు ఎన్నికల హామీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన తనయుడు లోకేష్ ఇద్దరు అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగ యువతీ యువకులకు 3000 రూపాయలు భృతి కల్పిస్తామని చెప్పి నిరుద్యోగ ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు అధికారంలోకి రెండు సంవత్సరాలు అవుతుంది ఇప్పటికీ నిరుద్యోగులకు భృతిపై అతీగతి లేదన్నారు కనీసం ఈ బడ్జెట్ లో అయినా నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించి ప్రతి నిరుద్యోగి కి 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అమలవుతుందని ఆశగా ఎదురు చూస్తే వారికి నిరాశే మిగిలిందన్నారు యువజన క్రీడలకు కేవలం 438 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని ఇది ఏమాత్రం సరిపోదని ఆయన అన్నారు రాష్ట్రంలో ఒలంపిక్స్ నిర్వహిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంతాలలో క్రీడా మైదానాలు అభివృద్ధి లేదని క్రీడా వికాస కేంద్రాలలో పరికరాలు లేవని కోచ్ లు లేరని పాఠశాలలో క్రీడా సామాగ్రి లేవని అన్నారు ఇవన్నీ తక్కువ బడ్జెట్ కు ఏమాత్రం సరిపోవని అన్నారు అలాగే ప్రతి ఏడాది కనీసం కేటాయించిన నిధులు ఖర్చు చేసిన కొద్ది మేరకే ఉపయోగం ఉండేదని అన్నారు ఇప్పుడైనా క్రీడలకు యువతకు బడ్జెట్లో నిధులు పెంచాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు హామీకి నిధులు కేటాయించాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు అందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

# ఏలేశ్వరంలో మహాశివరాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి

-బొదిరెడ్డి గోపి

--ఎస్సై రామలింగేశ్వరరావు,అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులతో ఏర్పాట్లు పరిశీలన



**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని ఏలేరు కాలువ వద్ద ఉన్న స్నానాల రేవును పట్టణ టిడిపి నాయకులు బదిరెడ్డి గోపి,ఎస్సై రామలింగేశ్వరరావు నగర పంచాయతీ కమిషనర్,స్థానిక ఎన్డిఏ కూటమి శ్రేణులు,సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భగా బొదిరెడ్డి గోపి,ఎస్సై రామలింగేశ్వరరావు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా రేపు ఈ స్నానాల రేవులో భారీ సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారని,దానికి తగ్గట్టు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. అనంతరం సమీపంలోని ప్రసిద్ధ శివాలయం ఉమా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు.భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,వైద్య సేవలు,త్రాగునీరు వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.స్నానాల రేవులో గజ ఈతగాళ్లను టీంలుగా విభజించి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు.భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలలో పోలీసులు ఆధ్వర్యంలో క్రమ నియంత్రణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ ముందుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,పెంద్ర శ్రీను,ఏలేశ్వరం హాస్పిటల్ అభివృద్ధి వర్కింగ్ కమిటీ చైర్మన్ వాగు రాజేష్,రాయుడు చిన్నా,మామిడి లలిత,బుగత శ్రీను,సామంతుల గోపి పలువురు అధికారులు ఎన్డీఏ కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వీరంరెడ్డి కాశీబాబు ఆధ్వర్యంలో భూపాలపట్నంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో శ్రీ పర్వత వర్ధనీ సమేత పంచాయతన రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో వీరంరెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భూపాల ప ట్నంగ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు మాట్లాడుతూ ఈ నెల 18 వరకు శ్రీ పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వ హించడం జరుగుతుందన్నారు.?ప్రధాన ఘట్టమైన స్వామివారి దివ్య కళ్యాణం శుక్రవారం రాత్రి 9 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహించామన్నారు.ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినాన ఏలానది తీరంలో పవిత్ర స్నానాలు,ప్రత్యేక అభిషేకాలు కోలాటం ప్రదర్శనలు ఉంటాయన్నారు.?భక్తుల వినోదం కోసం ఫిబ్రవరి 14, 17 తేదీల్లో డీజే ప్రోగ్రా మ్‌లు, ఫిబ్రవరి 16న 'ప్రాణ స్నేహితులు' సాంఘిక నాటకం వంటి సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.?చివరి రోజు ఫిబ్రవరి 18న ఉదయం త్రిశూల స్నానం, రాత్రి పుష్పయాగంతో వీరంరెడ్డి సోదరులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

# ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషితో,ఆర్ డి ఎస్ ఎస్ పనులు వేగవంతం,

టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ....



**ముత్తుకూరు ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ) :** తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషి తో కృష్ణపట్నం గ్రామం లో త్రీఫేస్ విద్యుత్ సరఫరాకు సంబంధించి ఆర్ డి ఎస్ ఎస్ స్కీం ద్వారా విద్యుత్ శాఖ అధికారులు చేపట్టిన నూతన స్తంభాల ఏర్పాటు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ వెల్లడించారు,శనివారం ప్రజా జ్యోతి న్యూస్ తో ఆయన మాట్లాడారు,తమ ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషితో పై స్కీం ద్వారా గ్రామ పంచాయతీలోని గోపాలపురం, కృష్ణపట్నం, అరకటి పాలెం, రామ్ నగర్, గ్రామాలలో అన్నిచోట్ల సుమారు 100 కి పైబడి నూతన విద్యుత్ స్తంభాలును సంబంధిత శాఖ అధికారులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు,ఇప్పటికే ఆయా పనులు చివరి దశకు చేరుకున్నాయని త్వరలోనే సంబంధిత శాఖ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు, ట్రాన్స్ఫారంలు ఏర్పాటుకు సంబంధించి అవసరమైన సుమారు 18 దిమ్మెలను గ్రామాల్లోని పలుచోట్ల అధికారులు సిద్ధం చేశారని శివకృష్ణ పేర్కొన్నారు, నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు అనంతరం ముత్తుకూరు సబ్‌స్టేషన్ ద్వారా త్రీఫేస్ విద్యుత్ సరఫరాను పై శాఖ అధికారుల ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు, కృష్ణపట్నం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో గ్రామాలలో విద్యుత్ వినియోగం అధికం కావడంతో సింగల్ ఫేస్ విద్యుత్ సరఫరా ద్వారా పై గ్రామాల ప్రజలు,లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను అనేక సందర్భాల్లో ఎదుర్కొంటున్న నేపథ్యంలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని పరిష్కరించే దిశగా మెరుగైన విద్యుత్ సరఫరాను గ్రామాల ప్రజలకు అందించే ఆలోచనతో ఎమ్మెల్యే సోమిరెడ్డి, ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని రాగాల తెలిపారు, అదేవిధంగా గతంలో బకింగ్ హామ్ కెనాల్ అవతల ఆక్వా సాగుకు సంబంధించి రైతులు విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆక్వా రైతులు సంక్షేమం కొరకు కృషిచేసి విద్యుత్ సరఫరా ను ఏర్పాటు చేసిన ఘనత కూడా తమ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికే దక్కుతుందని రాగాల గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# గెద్దనాపల్లిలో కోటి 80 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జ్యోతుల నవీన్

--ఘన స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ



**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షుడు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు.కిర్లంపూడి మండలం గెద్దనాపల్లిలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మంజూరు చేసిన సుమారు కోటి 80 లక్షల రూపాయలతో రోడ్లు,డ్రైనేజీలు కల్వర్టుల నిర్మాణానికి జ్యోతుల నవీన్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.గ్రామానికి విచ్చేసిన జ్యోతుల నవీన్ కుమార్ కు మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ,బీశెట్టి సూరిబాబు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,నీలం శ్రీను,అనుకూల శ్రీకాంత్,తూము కుమార్,చదరం చంటిబాబు,గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్,గుడాల చిట్టిబాబు,పెతకంశెట్టి మల్లారావు,మండల అభివృద్ధి అధికారి బావిశెట్టి హరికృష్ణ,పంచాయతీరాజ్ డిఈ వై ఉమాశంకర్,జేఈ పివి నారాయణ అధిక సంఖ్యలో మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి శివోహం జాగరణ కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా బహుళ స్థాయిలో నిఘా -- జిల్లా ఎస్పీ



**గుంటూరు ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీ రాత్రి పెద్దకాకాని మండలం నంబూరు హైవే సమీపంలోని దశావతార ఆలయం పక్కనున్న మైదానంలో నిర్వహించనున్న శివోహం జాగరణ కార్యక్రమానికి గుంటూరు జిల్లా పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశారు.కార్యక్రమానికి ముందు భాగంగా అడ్వాన్స్ సెక్యూరిటీ లియాజన్ (ఏ, ఎస్,ఎల్ ) నిర్వహించి, వేదిక పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఐఏఎస్, అదనపు ఎస్పీ (ఎల్, ఓ) ఏటీవీ రవికుమార్ తదితర పోలీసు, రెవెన్యూ అధికారులు కలిసి శనివారం ప్రాంగణాన్ని సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా బహుళస్థాయి భద్రతా ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. వేదిక పరిసరాల్లో సీసీ కెమెరాల ద్వారా 24 గంటల నిఘా ఏర్పాటు చేయడంతో పాటు డ్రోన్ కెమెరాల సహాయంతో గగనతల పర్యవేక్షణ చేపడుతున్నామని వెల్లడించారు. బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో సమగ్ర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పార్కింగ్ స్థలాలు గుర్తించి, ట్రాఫిక్ నియంత్రణకు మార్గదర్శకాలు సిద్ధం చేశారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను వేర్వేరుగా ఏర్పాటు చేసి జనసంచారం సులభంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అంబులెన్స్, ఫైర్ సర్వీసు సిబ్బందిని సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.భక్తులు మరియు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, భద్రతా తనిఖీల సమయంలో సహనంతో వ్యవహరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమం సాఫల్యానికి అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని గుంటూరు జిల్లా పోలీస్ శాఖ వెల్లడించింది.

# ఔషధం పేరుతో విషం అమ్మే బోగస్ మెడిసిన్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ డిమాండ్




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** మెడికల్ డ్రగ్స్ మాఫియా పై రాష్ట్ర వ్యాప్త సిపిఐ పిలుపులో భాగంగా శనివారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ..... రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ మెడికల్ డ్రగ్స్ మాఫియా అరికట్టడంలో విఫలం చెందుతున్నారని విచ్చలవిడిగా నకిలీ మందులు అమ్ముతున్న నియంత్రించడంలో పాలక ప్రభుత్వాలు ఎందుకు కృషి చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. విదేశాలలో దశాబ్ద కాలం నిషేధించిన ఔషధాలను భారతదేశానికి దిగుమతి చేసుకొని డ్రగ్ కంట్రోల్ కమిషన్ ద్వారా అనుమతితో విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నారని చిన్నపిల్లల పాలిట శాపంగా మారిన ఒక టానిక్ పై నిషేధం ఉన్నప్పటికీ దానిని అమ్ముతున్న ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో 60 వేలు మందుల షాపులు కొనసాగుతున్నాయని అందులో బీఫార్మసీ ఎం ఫార్మసీ చేసినటువంటి వారు 30 వేల మంది ఉన్నారని చెబుతున్నప్పటికీ స్పష్టత లేదని మరో 30 వేల మంది అనుభవం లేని వ్యక్తులు నిర్వహణ చేస్తున్నారని దీని కారణంగా ఏ జబ్బుకు ఏ మందులు ఇవ్వాలో తెలియక ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఫార్మసీ విద్యార్థులకు సరైన ఉపాధి అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించలేదని నాలుగువేల మంది బోగస్ ఫార్మసీ సర్టిఫికెట్లు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం నిగ్గుతెల్చిందన్నారు. క్లినికల్ ల్యాబ్ ల పేరుతో ఏర్పాటు చేసుకున్న కొంతమంది వ్యక్తులు ఆర్ఎంపీ డాక్టర్లు అవతారం ఎత్తి ఎంబిబిఎస్ చేసిన వారి కంటే ఎక్కువ మందులు సూదులు వాడుతున్నారని బద్వేల్ పట్టణంలో మెడికల్ ల్యాబ్ ల యొక్క డాక్టర్లు ప్రజలను జలగల్లా పట్టి పీడిస్తున్నారని, ఏమాత్రం వైద్యం తెలియనటువంటి డయాగ్నటిక్ సెంటర్లో పేరు పెట్టుకుని విచ్చలవిడిగా వైద్యం చేస్తున్నప్పటికీ జిల్లా వైద్య శాఖ అధికారులు డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు మామూళ్ల మత్తులో జోగుతున్నారని, దీనికి కారణం బద్వేల్ పట్టణంలోని మెడికల్ షాపు యాజమాన్యాలు సిండికేట్ అయ్యారని, అయిదు రూపాయలు అమ్మ వలసిన ఒక టాబ్లెట్ పది రూపాయల నుంచి 15 రూపాయల వరకు అమ్ముతున్నప్పటికీ చోద్యం చూస్తున్నారని మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అనుమతులు లేని మెడికల్ షాప్ ల్యాబ్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా సహాయ కార్యదర్శులు ఇమ్మానియేల్ పివి రమణ కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ రవికుమార్ విజయమ్మ పెంచలయ్య సునీల్ నాగరాజు చెన్నయ్య నాగేష్ జివిఎల్ నరసింహ పెద్ద ఎత్తున సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియాను అరికట్టకపోతే ప్రజా తిరుగుబాటు తప్పదు

**: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి**

**ప్రజలకు వైద్యం దూరం చేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలి**




**గుంతకల్లు ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మెడికల్ మాఫియా ప్రజలు జీవించే హక్కుపై పరోక్ష దాడి కొనసాగిస్తున్నదని, నాణ్యతలేని, బోగస్ మందులు విచ్చలవిడిగా మార్కెట్లో ప్రవేశించి వేలాది మంది ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెడుతున్న మెడికల్ ఫార్మా మాఫియాను అరికట్టకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, రాష్ట్ర హమాలి యూనియన్ నాయకులు మహేష్ అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో నేడుతున్న మెడికల్ ఫార్మా మాఫియాను అరికట్టాలని శనివారం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, రాష్ట్ర అమాలి యూనియన్ నాయకులు మహేష్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఫార్మా పరిశ్రమలు, కార్పొరేట్ ఆసుపత్రులు నాసిరకం మందులతో నిరంతరం ప్రజలను దోపిడీ చేస్తున్నాయని, మెడికల్, ఫార్మా మాఫియాను పాలక ప్రభుత్వాలు అడ్డుకోవాలని, అద్దె సర్టిఫికెట్లతో ఫార్మసిస్టులు లేకుండా మందుల అమ్మకాలు చేస్తున్నారని, ప్రజల ఆరోగ్యం మరింత క్షీణించి ప్రాణాలు కోల్పోతున్నారని ప్రజల ఆరోగ్యం వ్యాపార వస్తువుగా మారకూడదని, జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని, రాజ్యాంగ బద్ధంగా కల్పించిన హక్కులను కాలరాయడానికి ఎవరికీ అనుమతి లేదని అన్నారు. ఫార్మాస్యూటీకల్ కంపెనీలు అధిక లాభాల కోసం నాణ్యతను తాకట్టు పెడుతు న్నాయి, కార్పొరేట్ ఆసుపత్రులు అవసరంలేని టెస్టులు శాస్త్ర చికిత్సలు సూచిస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయి, ల్యాబ్ సెంటర్లు వైద్యులతో అవినీతి కమిషన్ వ్యవస్థను మెడికల్ కి ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నా యి, డ్రగ్ కంట్రోల్ ఎంత రాగం పర్యవేక్షణలో ఘోరంగా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంద ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు ఈశ్వరయ్య. దాసరి శీను, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, దేవేంద్ర, ఏఐటియు సి అధ్యక్షులు సురేష్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకటనాయక్, నాయకులు నందు, హమాలీ యూనియన్ నాయకులు కత్తి సైనా, పెద్దయ్య,ఆటో నాయకులు శివ,అంజి మొదలగు నాయకులు పాల్గొన్నారు.


# తిరుణాల సందర్భంగా వీధిలైట్లు ఏర్పాటు.



**రుద్రవరం ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** తిరుణాల సందర్భంగా రెండు గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు వైసిపి నాయకుడు బైరి బ్రహ్మం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం సర్పంచ్ బైరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెడ్డి పల్లె, తువ్వపల్లి గ్రామాల్లో దాదాపు 60 వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు వీధి బల్బులు ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

# టి,లింగం దిన్నె కు చేరిన పార్వేట ఉత్సవ పల్లకి.

**ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు.**



**రుద్రవరం ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని టి లింగం దిన్నె గ్రామానికి చేరుకున్నారు. శుక్రవారం తిప్పారెడ్డిపల్లి గ్రామం నుండి అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తుల పల్లకి లింగం దిన్నె గ్రామ పొలిమేర వద్దకు చేరుకోగానే గ్రామ పెద్దలు , అధికారులు మేల తాళాలతో ఎదురేగి స్వామివారి పల్లకిని గ్రామంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తుల పల్లకి గ్రామంలోని పలు తెలుపులపైన కొలువుదీరడంతో స్వామివారికి గ్రామస్తులు , పెద్దలు రాజశేఖర్ రావు, మురళీధరరావు, శ్రీనివాస రావు లు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి రాకతో గ్రామంలో తిరుణాల సందడి, బంధువుల రాకతో గ్రామం కిక్కిరిసిపోయింది. తిరుణాల వాతావరణం నెలకొనడంతో గ్రామంలో ఎస్సై జయప్ప పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీ శ్రీ శ్రీ మాలే పెద్దయ్య స్వామి తిరుణాల మహోత్సవం లో టీడీపీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చెయ్యండి

**టీడీపీ మండల అధ్యక్షుడు గాలివీటి సురేంద్ర రెడ్డి**



**రామాపురం ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** రాయచోటి నియోజకవర్గంలోని చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామం,కురువపల్లి చింతోళ్ళ మాలే దగ్గర వెలిసిన శ్రీ శ్రీ శ్రీ మాలే పెద్దయ్య స్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అనగా 16 వతేదీన ఉదయం 11 గంటల నుండి భారీ అన్నదాన కార్యక్రమం కలదు.కావున ఈ కార్యక్రమానికి రామాపురం మండలం లోని అన్ని గ్రామపంచాయతీలు టిడిపి నాయకులు ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాను.

# మామిలపల్లెలో మహా శివరాత్రి వేడుకలు

**నారాయణరెడ్డి స్వామి మఠంలో ప్రత్యేక పూజలు -- అన్నదానం -- కొలాటాలు**

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14 :** శ్రీశ్రీశ్రీ పుష్పగిరి నారాయణరెడ్డి స్వామి మఠం నందు మహా శివరాత్రి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు మఠం కమిటీ సభ్యులు తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణతో పాటు సంప్రదాయ కొలాట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. కావున చుట్టుపక్కల గ్రామాలైన చూపుపాకల ప్రాంత ప్రజలు, భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

**మఠం వివరాలు :**నారాయణరెడ్డి స్వామి మఠం,మామిళ్ళపల్లె పంచాయతీ,చింతకొమ్మదిన్నె మండలం,కడప జిల్లా.

**కార్యక్రమ తేదీ :**స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరంమాఘ మాసం -- కృష్ణ పక్షం -- త్రయోదశితేదీ : 15-02-2026 (ఆదివారం)

**కార్యక్రమ వివరములు :**

- ఉదయం 7:00 గంటల నుండి - ప్రత్యేక పూజా కార్యక్రమము
- సాయంత్రం 5:00 గంటల నుండి - సాయంకాల పూజలు
- సాయంత్రం 7:00 గంటల నుండి - అన్నప్రసాద వితరణ
- రాత్రి 8:00 గంటలకు - కొలాట కార్యక్రమము

కావున భక్తాదులందరూ ఈ మహా శివరాత్రి పవిత్ర సందర్భంగా పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా మఠం కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.


# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలపై మోసం చేసే పత్రంగా ఘోరంగా విఫలమైంది

**సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శిసిద్దిగాళ్ళ శ్రీనివాసులు**



**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలపై మోసం చేసే పత్రంగా మారింది. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత, పేద ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైంది. ధరల పెరుగుదలతో అల్లాడుతున్న ప్రజలకు ఎలాంటి ఉపశమనం లేకుండా, సంక్షేమ పథకాలకు నిధులు తగ్గిస్తూ కార్పొరేట్ వర్గాలకు మాత్రం లాభాలు చేకూర్చేలా బడ్జెట్ రూపొందించారు.వ్యవసాయం, ఉపాధి హామీ, విద్య, వైద్యం వంటి కీలక రంగాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిదర్శనం. నిరుద్యోగ సమస్యపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం యువత ఆశలపై నీళ్లు చల్లినట్టే. ఈ బడ్జెట్‌ను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ. ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్‌ను తక్షణమే సవరించకపోతే ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు,

# టిడిపి యువనాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసినకసినేని మహేంద్ర నాయుడు,వీరమల్లు నాయుడు,పేయల మల్లికార్జున నాయుడు



**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** రాయచోటి రూరల్ మండలం, మాధవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి రాయచోటి నియోజకవర్గం టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారితో చర్చించారు. మే నెలలో జరిగే శ్రీశ్రీశ్రీ మూల గంగమ్మ తల్లి జాతర వస్తున్నందువలన మూలపల్లి లింక్ రోడ్డు నుంచి మూల గంగమ్మ తల్లి గుడి వరకు సీసీ రోడ్ మంజూరు కోసం వారు వినతిపత్రం అందించారు. వెంకట పురం నుండి గురికనివండ్లపల్లె వరకు 5.0 కిలోమీటర్ల బిటి రోడ్డు మంజూరు చేయాలి అని , అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, వారి దృష్టికి తీసుకెళ్లారు. మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతు వారి సమస్యలను మంత్రితో చర్చించి , పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ఐటిడిపి రాయచోటి మండల అధ్యక్షుడు రామ్మోహన్, మధు బాబు, నరసింహ నాయుడు, నాగభూషణ రెడ్డి, సుబ్బయ్య నాయుడు, రఘునాథ నాయుడు, రామాంజనేయులు నాయుడు పాల్గొన్నారు.

# బి నాగిరెడ్డిపల్లి లో అగ్ని ప్రమాదం.

**సజీవ దహనమైన ఆవు. నాలుగు గేదెలకు తీవ్ర గాయాలు.**

**. ప్రమాదంలో మృతి చెందిన ఆవు.**



**రుద్రవరం ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండల పరిధిలోని బి నాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో పశువుల పాక దగ్ధం కావడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బి నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు సుధాకర్ రాత్రి సమయంలో దోమల భారీ నుండి తన పశువులను రక్షించే క్రమంలో పశువుల కొట్టంలో పొగ పెట్టడం జరిగిందన్నారు. పొగ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి పశువుల కొట్టం కాలుతూ మంటలు వ్యాపించడం జరిగిందన్నారు. మంటలను గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసే సమయానికే పశువుల కొట్టంలోని ఒక ఆవు పూర్తిగా కాలిపోయి సజీవ దహనం చెందిందన్నారు. నాలుగు గేదెలు ఒక దూడ అగ్రి ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి అన్నారు. పశువుల కొట్టం లోని వ్యవసాయ సామాగ్రి పూర్తిగా కాలిపోవడం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకుని గాయాల పాలైన గేదెలకు తక్షణ వైద్య సేవలను అందించారు . అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టాన్ని గుర్తించేందుకు స్థానిక వీఆర్వో నీలకంటేశ్వర్ అక్కడికి చేరుకొని వివరాలను సేకరించారు. అగ్ని ప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన రైతు సుధాకర్ కు ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయంతో ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# జవాన్ల త్యాగం... భారత చరిత్రలో చెరగని ముద్ర

**ఎస్సై జి.శోభ**




**లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** 2019లో జరిగిన పుల్వామా దాడిలో అమరులైన సీఆర్పీఎఫ్ జవాన్లకు లక్కిరెడ్డిపల్లి ఎస్సై జి శోభ, గ్లోబల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దాక్షాయని ఆధ్వర్యంలో విద్యార్థులుతో కలసి ఘన నివాళులు అర్పించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శోభ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడికి ఇప్పటికీ స్ఫూర్తినిస్తోందని అన్నారు.2019లో ఈ రోజున పుల్వామాలో ప్రాణాలు అర్పించిన వీర సైనికులను స్మరించుకుంటు వారి సేవ, సంకల్పం, దేశభక్తి ఎప్పటికీ మనందరి జ్ఞాపకాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి అని తెలిపారు.ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా బ్లాక్ డేగా భారతీయులు జరుపుకొంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగల ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించిన యండిపిస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్

**కృతజ్ఞతలు తెలిపిన చెర్లోపల్లి గ్రామంలోని మాదిగలు**



**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లి గ్రామంలోని మాదిగలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇండ్ల సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించడంతో ఆ గ్రామంలోని మాదిగలు యండిపిస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు వ్యవసాయం చేసుకోవడం కోసం భూములు లేవని, మాకు వ్యవసాయ భూములు ఉంటే వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తామని, మాకు ఎటువంటి ఉపాధి లేదని మాకు వ్యవసాయ భూములు కల్పించే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా యండిపిస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారు వారితో మాట్లాడుతూ మీకున్న ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే భూములు లేని వారికి వ్యవసాయ భూములు కేటాయించి, మీకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు. మాదిగ జాతి కోసం అహర్నిశలు కష్టపడుతూ మాదిగల అభివృద్ధే పనిచేసే మీలాంటి నాయకులు మన జాతిలో పుట్టడం మాకు ఎంతో గర్వకారణమని మేము కూడా మీ సిద్ధాంతాలకు అనుగుణంగా మీ అడుగుజాడల్లో నడుస్తామని గ్రామస్తులు అన్నారు.యండిపిస్ మీకు అన్ని విధాల అండగా ఉంటుందని మీకు ఏ సమస్య వచ్చినా మీ వెన్నంటే ఉంటూ మీ సమస్యలను పరిష్కరించే విధంగా యండిపిస్ నాయకత్వం పనిచేస్తుందని అన్నారు.

# వెట్టి చాకిరి నిర్మూలనపై కనిగిరిలో కొవ్వొత్తుల ర్యాలీ




**కనిగిరి ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎం.కె.ఆర్.ఎస్.టి యానాదుల కాలనీలో శనివారం ప్రభుత్వ శాఖల సౌజన్యంతో న్యాయ సేవాధికార సంస్థ, వెట్టి విమోచన కూటమి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెట్టి చాకిరి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం 1976 అమలకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వెట్టి చాకిరి ఒక శ్రమ దోపిడీ మరియు నేరమని పునరుద్ఘాటిస్తూ వెట్టి చాకిరిని నిర్మూలిద్దాం, వెట్టి చాకిరి ఒక నేరం, వెట్టి చాకిరి రహిత ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం అనే నినాదాలతో కొవ్వొత్తులు వెలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్,పారా లీగల్ వాలంటీర్,వెట్టి విమోచన కూటమి కనిగిరి డివిజన్ కన్వీనర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు పాల్గొని ప్రజలకు వెట్టి చాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వెట్టి చాకిరి చట్టవిరుద్ధమని, ప్రతి వ్యక్తి గౌరవంతో జీవించే హక్కు కలిగి ఉన్నాడని వారు పేర్కొన్నారు.బాండెడ్ లేబర్ సిస్టం (అబోలిషన్) యాక్ట్, 1976 ప్రకారం వెట్టి చాకిరి పూర్తిగా నిషేధించబడిందని ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ వెట్టి చాకిరి నిర్మూలనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం వెట్టి చాకిరి నిర్మలన పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు,స్థానిక ప్రజలు,యానాది సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోల్ రెడ్డి రామిరెడ్డి కర్మకాండలో నివాళులు అర్పించిన బిసిసిబి డైరెక్టర్ పోలిసుబ్బారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** సుబ్బారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డిలక్కిరెడ్డి పల్లె మండలం కస్తూ రాజుగారి పల్లె పంచాయతీ కస్తూరాజుగారి పల్లె నందు పోలిరెడ్డి సుబ్బారెడ్డి.సోదరులు పోలిరెడ్డి రామిరెడ్డి దశ దిన కార్యక్రమం లో పాల్గొని అయన చిత్ర పటానికి నివాళులు అర్పించిన పోలిరెడ్డి కుటుంబ సభ్యులు, పోలిరెడ్డి సుబ్బారెడ్డి, పోలిరెడ్డి నాగిరెడ్డి, అర్జున్ రెడ్డి, దేవప్రకాష్ రెడ్డి, కిషన్ కుమార్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, శివారెడ్డి,శివప్రసాద్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, నరసింహా రెడ్డి, మోహిత్ సాయి, రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు

# నిత్య పూజయ్య స్వామి వారి సన్నిధి లో కడప నగర మేయర్.




**ఫిబ్రవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రేపు ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా వైఎస్ఆర్ జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం నిత్య పూజ కోన లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నిత్య పూజయ్య స్వామి వారిని కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కాలినడకన దర్శించుకున్నారు. కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి వైఎస్ఆర్సీపీ నాయకులు వాసు, బండి శివానంద రెడ్డి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి శివుని ఆశీస్సులు పొందారు. ఆలయ ఈవో శ్రీధర్ మరియు ఆలయ పురోహితులు మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్ లను ఘనంగా సన్మానించారు. అపూర్వ ఫ్లవర్ డెకరేషన్స్, కంటా బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ లు నాయకులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిత్యపూజ కోన లో మహా శివరాత్రి సందర్భంగా దాదాపుగా 25 సంవత్సరాలు నుండి అపూర్వ ఫ్లవర్ డెకరేషన్స్ కంటా బ్రదర్స్ వారు అన్నదానం, త్రాగునీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మూడు రోజులపాటు వేలాదిమంది కి వివిధ రకాల ఆహార పదార్థాలతో రుచికరమైన అల్పాహారం, భోజనం ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం వారి సేవ కార్యక్రమం లో అంకిత భావాన్నీ తెలియజేస్తుందన్నారు. ఈ లంకమల్ల అడవిలో మూడు రోజులు వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సాధారణ విషయం కాదని అది దైవ అనుగ్రహంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఆ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు మంచి జరగాలని ఆ శివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మేయర్ ఆకాక్షించారు.

# మల్లెం కొండేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లను పరిశీలించిన:

బద్వేల్ ఆర్ డి ఓ



**గోపవరం ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి న్యూస్) :** గోపవరం మండలం లోని మల్లెం కొండేశ్వర స్వామి గుడి నందు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లు పర్యవేక్షించిన బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ , ఏపీఐఐసి డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి , ఎక్సైజ్ సిఐ సీతారాంరెడ్డి , ఆర్టీసీ డిఎం నిరంజన్ రెడ్డి. మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని రెవెన్యూ డివిషనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. అలాగే ఆర్టీసీ డి ఎం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా ఆర్టీసీ వారు బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది . అందుకుగాను ప్రతి ఒక్కరు ఇబ్బంది పడకుండా మీకు సౌకర్యంగా సురక్షితంగా ఆర్టీసీ బస్సులో నే ప్రయాణించాలని ఆయన అన్నారు.

# ఈనెల 22న నిర్వహించే ?బీసీ సింహ గర్జన మహాసభను జయప్రదం చేయాలి

-- బీసీవై పార్టీ నియోజవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్



**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** బీసీల హక్కుల సాధన కోసం, వారిపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ నెల 22న నిర్వహించనున్న 'బీసీ సింహ గర్జన' మహాసభను విజయవంతం చేయాలని భారత చైతన్య యువజన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పోతులూరు, వాకపల్లి, ధర్మవరం గ్రామాల్లో ఈనెల 22న విజయవాడలో జరిగే బీసీ సింహం గర్జన మహాసభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో విజయవాడ-గుంటూరు మధ్య గల నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఈ భారీ బహిరంగ సభ జరగనుందని తెలిపారు. బీసీలపై దాడులు, మోసపూరిత రాజకీయాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి బీసీ యువత, రైతులు, అణగారిన వర్గాలు వేలాదిగా తరలివచ్చి బీసీల సత్తా చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కోన గంగాధర్, మడబాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు కృషి

కన్నుల విందుగా శ్రీ భద్ర కాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణముహోత్సవం

స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన టిడిపి నియోజకవర్గం నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి


లక్ష్మీప్రసాద్ రెడ్డి గారికి స్వాగతం పలికిన ఆలయ అర్చకులు,ఆలయ పర్యవేక్షణ అధికారి,కమిటీ చైర్మన్,కార్యవర్గ సభ్యులు

నందీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళా తాళాలతో ఊరేగింపుగా స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో కార్యక్రమంలో డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

స్వామి,అమ్మ వార్ల కళ్యాణమహోత్సవం కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు



**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్ర కాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు స్వామి వారి కళ్యాణం కార్యక్రమం కన్నుల విందుగా జరిగింది. ఏపీ రవాణా, యువజన,క్రీడల శాఖ మంత్రి వర్యులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చనాలతొ,ప్రత్యేక పూల పుష్పాలంకరణతో



స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నడ భక్తులతో పాటు తెలుగు రాష్ట్రాల భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం సౌకర్యాన్ని కల్పించారు ఆలయ అధికారులు. ఈ సందర్భంగా డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ భద్ర కాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ప్రతీ ఏటా కూడా 11 రోజులు పాటు అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో అన్నమయ్య జిల్లా ప్రజలు,కర్షకులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాక్షించారు. వారి వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు,మండిపల్లి అభిమానులు .పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**అమర జవాన్లకు అశ్రునివాళి**

**గుంతకల్లు ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలు మరువలేనివని శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కే.సి హరి కుమార్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 14న పుల్వామా ఉగ్రవాదుల దాడిలో ప్రాణాల ర్పించిన 40 మంది అమర జవాన్లను స్మరించుకుంటూ ఎన్ సీ సీ ఆధ్వర్యంలో కళాశా ల కరస్పాండెంట్ కే.సీ హరికుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కే .వెంకటేశ్వర్లు కళాశాల ఎన్ సీ.సీ ఆఫీసర్స్ లెఫ్టినెంట్ జి ప్రకాష్, లాస్య అధ్యాపకులు, ఎన్ సీ.సీ క్యాడేట్స్, విద్యార్థు లు నివాళులర్పించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు



వేసి, కొవ్వొ త్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించిచారు. పుల్వామా ఉగ్రదాడి ఘటనలో ప్రాణా లను కోల్పోయిన వీర జవాన్ల ను స్మరించుకున్నారు. కళాశా ల కరస్పాండెంట్ కే.సి హరికు మార్ మాట్లాడుతూ దేశ రక్షణ లో భాగంగా తమ ప్రాణాలు కోల్పోయిన అమర జవాన్ల సేవలను భారత జాతి ఎప్పు డు మరిచిపోదని, దేశ రక్షణకు వీర సైనికుల శౌర్యమే స్ఫూర్తి దాయకమన్నారు. ఒకేసారి 40 మంది జవాన్లు పుల్వామా ఉగ్రదాడిలో కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. పుల్వామా ఘటనలో వీరమరణం పొంది న జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ ఎన్ సీ సీ క్యాడేట్స్ చే కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేగుల సురేష్ బాబు అధ్యాపకులు టి వెంకట రమణ,బసెట్టి క్రిష్ణయ్య, ఖాజా వలి అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ అవగాహనతోనే మెరుగైన పౌరసమాజం సాధ్యం

**గుంతకల్లు ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** శనివారం అనంతపు రంలోని డిగ్రీ ఆర్ట్స్ కళాశాల లోని డ్రామా హాలు నందు ఏసిఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగము సాధించిన ప్రగతి అమలు తీరు, బహుజన వారియర్స్ జీవిత చరిత్రలు మరియు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు ప్రసంగాలకు సంబంధించి ఏప్రిల్ 11న అమరావతి నందు జరుగు పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య వక్తలుగా ,అతిథులుగా శ్రీ బాల బోయిన సుదర్శన్ ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్,) ఎం కిష్టప్ప (రిటైర్డ్ జడ్జి), జి నాగభూషణం (బిఎస్పి అనంతపూర్ జిల్లా లీడర్), కిషోర్ కుమార్ (బాంబ్సెఫ్ జిల్లా ఇంచార్జ్), పోతుల నాగరాజు (ఆర్పీఎస్ ఫౌండరు) పాల్గొని ప్రసంగిస్తూ మన దేశం స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ ప్రజాస్వామ్యం మార్గంలో నడు స్తుంది అంటే దానికి కారణం దాని పునాది అయినా మన భారత రాజ్యాంగం అనీ, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన రాజ్యాంగం




అనీ, అలాగే కుల ,మత , ప్రాంత భేదాలు లేకుండా అందరికీ సమానత్వాన్ని అందించే మహోన్నత గ్రంథం మన రాజ్యాంగం అనీ, రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమే అనీ ,రాజ్యాంగం అంటే కేవలం చట్టాల పుస్తకం కాదు అది కోట్లాది భారతీయుల ఆశల ప్రతిరూపం అనీ ,భారతదేశం అనే గొప్ప రథానికి రాజ్యాంగం ఒక దిక్సూచి అనీ ,మన మనకు లభించిన ప్రాథమిక హక్కులు ఎంత ముఖ్యమో మనం నిర్వర్తించాల్సిన ప్రాథమిక విధులు కూడా అంతే ముఖ్యమనీ కావున ప్రతి పౌరుడు తన హక్కులను బాధ్యతలను గురించి తెలుసుకోవాలని అని అన్నారు. మరియు వివిధ సంఘాల క్యాలెండర్లు ఆవిష్కరించడం జరిగింది. అరె భారత రాజ్యాంగ అవగానే వేదిక సహకరించిన వాలంటీ ర్లకు ప్రశంసా పత్రాలను అందిం చడం అలాగే భారత రాజ్యాంగ అవగాహన వేదిక వెబ్సైట్ను సుదర్శన్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జింకల వేణు గోపాల్, జింకల సరస్వతి, ఏ చంద్రశేఖర్,తలారి. ఆనంద రాజు, నాగరాజ్ రామాంజనే యులు,మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి, తోక భారతి,జి లక్ష్మి,లత, రాంబాబు, వరప్రసాద్, విజయ భాస్కర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# బ్లాక్ డే సందర్భంగా వీర జవాన్లకు ఘణంగా నివాళి

-ప్రిన్సిపాల్ విక్కీ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ రూబీ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి టేకులబోరు నుంచి కూనవరం వరకు ర్యాలీ.




**ప్రజాజ్యోతి కూనవరం ఫిబ్రవరి 14 :** మండలంలోని విక్టోరియా మంటెసోరి హై స్కూల్ ఆధ్వర్యంలో బ్లాక్ డే సందర్భంగా పుల్వామా దాడిలో అమరులైన భారత వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విక్కీ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ రూబీ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి టేకులబోరు నుంచి కూనవరం వరకు ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం పాఠశాలలో డాక్టర్ విక్టోరియా సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వీర జవాన్ల ధైర్యసాహసాలు, త్యాగాలను ప్రతిబింబించే స్కిట్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విక్కీ సింగ్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన జవాన్ల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రూబీ సింగ్ విద్యార్థుల్లో దేశభక్తి భావన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థులు కూడా జవాన్ల త్యాగాలపై ప్రసంగాలు చేశారు.

# మార్కాపురం జిల్లా ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన - నరేంద్ర బాబు



**కనిగిరి ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** త్రినేత్రుడు, ఆదిదేవుడిగా, భోళాశంకరుడిగా, భూ ప్రపంచంలో ప్రజలందరిచే ఆరాధించబడే పరమాత్మయే పరమేశ్వరుడు మహా శివుడు శివరాత్రి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ పరమ శివుని అనుగ్రహం మీ కుటుంబ సభ్యులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ మార్కాపురం జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన మార్కాపురం జిల్లా కన్వీనర్ సిరిమామిళ్ల నరేంద్ర బాబు.

# మోసపూరిత బడ్జెట్

వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు. ఈ రెండేళ్లలో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన విధంగానే మరో సారి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదాయం రూ. 1,37,000 కోట్లు వస్తుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక వనరులు, రెవిన్యూ అంచనా ప్రకారం రూ. 97 వేల కోర్టు మాత్రమే ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. 40-50 వేల కోట్లు ఎక్కువగా రాబడి వస్తుందని చెబుతూ, రాష్ట్ర ప్రజలను మరో సారి మోసం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. బడ్జెట్ ను పూర్తిగా పరిశీలిస్తే ప్రభుత్వ డొల్లతనం ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. సీనియర్ నాయకుడు అని చెప్పుకుంటూ గతంలో పాలన చేసిన చంద్రబాబు, ఇప్పుడు జరిగిన రెండేళ్ల పాలన అంతా మోసపూరితంగానే కనిపిస్తోంది. రెండేళ్ల పాలనలో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇచ్చిన పాపాన పోలేదని ఆయన గుర్తు చేశారు. ఒకవైపు విద్యార్థులను, రైతులను పూర్తిగా వంచించారని పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన పాలన మాదిరిగానే రాబోవు మూడేళ్ళ పాలనంతా మోసపూరితంగానే ఉంటుందన్న విషయం ఈ బడ్జెట్ ను చూస్తే కళ్ళకు కట్టినట్టు అర్థమవుతుందన్నారు. ఇంకోవైపు రాయచోటికి జిల్లా కేంద్రం లేకుండా చేయడంతో పాటు,ఇంతవరకు ఈ ప్రభుత్వం లో అభివృద్ధి పనులు కూడా జరగకపోవడం బాధాకరమన్నారు. దీంతోపాటు అన్నమయ్య జిల్లాకు, రాయచోటికి కొత్తగా ఈ బడ్జెట్లో కేటాయింపులు ఏమి జరగలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన జల్ జీవన్ మిషన్ పనులు గత ప్రభుత్వంలోనే కేటాయించడం జరిగింది అన్నారు. నూతన కార్యాలయాలకు కూడా గత ప్రభుత్వ హయాంలోనే నిధులు మంజూరై పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. అయితే జిల్లా కేంద్రంలో లేకుండా మోసం చేసారన్నారు. ఈ బడ్జెట్లో రాయచోటికి ఎటువంటి నిధులు కేటాయింపులు జరగకపోవడం బాధాకరమన్నారు. రైల్వే లైను, విద్య, పారిశ్రామిక రంగానికి నిధులు కేటాయించలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇరిగేషన్ పనులే ఇప్పటికీ జరుగుతున్నాయని గుర్తు చేశారు.

# పేదవారికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన :ఎమ్మెల్యే ఎమ్మెల్సీ



బద్వేలు మండలం గుంతపల్లె గ్రామ రెవిన్యూ సర్వేనెంబర్ 958/2 లో పేదల స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధా. పేదవారు కట్టుకున్న కట్టడాలు కూల్చి వేయడంతో తమ స్థలాల దగ్గరే నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులును వారు పరామర్శించి స్థలాలకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నరు. మీకు స్థలాలు ఇచ్చినప్పుడే ఇంటిని నిర్మించుకొని ఉండుంటే ఇప్పుడు ఈ సమస్య వచ్చి ఉండేది కాదు. అని వారు అన్నారు అందుకు బాధ్యతలు. మా పరిస్థితి తినడానికే కష్టంగా ఉంది మేము నిదానంగా ఇంటిని నిర్మించుకోవాలని అనుకున్నాము కానీ ఇప్పుడు కొంచెం కొంచెం కట్టడాలు నిర్మించుకొని మేము ఉంటే వారు వచ్చి మా కట్టడాలు కూల్చివేయడం అన్యాయం మీరే న్యాయం చెప్పండి సార్ అని. వారిని అడిగారు అందుకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అక్కడ ఉన్న వారి పరిస్థితిని చూసి మీ అందరికీ మేము అండగా ఉంటామని అలాగే కలెక్టర్ తో మాట్లాడి న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చారు.

# పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.



**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శివం అంటే చైతన్యమని, శివుడి నుంచే యోగ సంప్రదాయం వచ్చిందని తరతరాల విస్వాశమని ఆయన గుర్తు చేశారు. శివుడు లింగాకారంలో ఉద్భవించిన రోజు శివరాత్రి అని తెలిపారు. శివతత్వం అనుసరణీయ మన్నారు. అభిషేకప్రియుడైన శివుడు ఆది దేవుడని, కోరిన వరాలిచ్చే బోళాశంకరుడన్నారు. నియోజక వర్గమంతా భక్తుల హర హర మహాదేవ ఘోషలతో మారుమ్రోగాలని ఆయన ఆకాంక్షించారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రవత్తులుతో నిర్వహిస్తున్న భక్తులుకు, ప్రజలకు భోళా శంకరుని ఆశీస్సులుఎల్లవేళలా ఉండాలని, ప్రజలకు సుఖ సంతోషాలును, భోగ భోగ్యాలను, శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# కాట్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** కెఎటి అకాడమీ వారు వెలువరించిన లెవల్ –2 ఫలితాల్లో స్థానిక కడప రోడ్డు మాసాపేటలో గల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ ( సి.బి.ఎస్.ఇ) విద్యార్థులు 13 మంది నగదు పురస్కారాలు 58 మంది మెడల్స్ 38 మంది మెరిట్ సర్టి ఫికెట్ లు సాధించారు.శ్రీచైతన్య స్కూల్స్, కడప డివిజన్ ఎ.జి.ఎమ్ డి.రమణయ్య విద్యార్థులను అభినందిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.పేద,బడుగు, బలహీనవర్గాల విద్యార్థులలో దాగియున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కేఏటి తరపున పోటీ పరీక్షలను ప్రతి ఏడాది నిర్వహిస్తారని అన్నారు.కెఎటి అకాడమీ నిర్వ హించిన మ్యాథ్స్, ఫిజిక్స్,కెమిస్ట్రీ, విభాగాల్లో విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచి ఉత్తమ బహుమతులకు ఎంపిక కావడం అభి నందనీయమని ప్రాంతీయ సంచా లకులు పి.మహ బూబ్ బాషా అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజేతలకు వారి తల్లిదండ్రుల చేతులమీదుగా బహుమ తులను ప్రదానం చేశారు.శ్రీ చైతన్య యాజమాన్యం పొందుపరచిన అకాడమిక్ ప్లాన్ తోబాటు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపడంవల్ల పోటీపరీక్ష ఏదైనప్పటికీ ఉత్తమ ఫలితాలను సొంతం చేసుకోగలుగుతున్నామని వారన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ కళాభారతి కోఆ ర్డినేటర్ కుటుంబరావు వైస్ ప్రిన్సిపాల్స్ జీవానందం సెలీనా డీన్ శ్రీనివాస్ ఇన్చార్జిలు నరసింహులు వర ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆచంటేశ్వర స్వామి కళ్యాణ..కమనీయం



**ఆచంట, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 14 :** ఆచంట శ్రీ ఉమా రామేశ్వర స్వామి ( ఆచంటేశ్వర స్వామి ) కళ్యాణ మహోత్సవం శనివారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది. పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని తిలకించి పులకించారు. ఆలయ అర్చకులు శంకరమంచి ఉమామహేశ్వరరావు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు..కార్యక్రమానికి ఉభయ దాతలుగా గొడవర్తి వీర వెంకట సత్యనారాయణ, నెక్కంటి దుర్గాప్రసాద్ లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నెక్కంటి గజేశ్వరరావు, ఆలయ ఈవో ఎస్ఎస్ రంగరాజు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు సమతూకం ఈ బడ్జెట్

## రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026–27 వార్షిక బడ్జెట్ సర్వజన హితంగా ఉందని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కొనియాడారు.

బడ్జెట్ అంచనా: రూ. 3,32,205 కోట్లతో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా బడ్జెట్ రూపొందించబడింది.



**రాయచోటి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిన రాష్ట్రాన్ని, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గత వైఫల్యాల సవరణ: గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందని, ఆ శిథిలాల మీద స్వర్ణాంధ్ర నిర్మాణానికి పూనుకున్న కూటమి ప్రభుత్వం, అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిధులు కేటాయించిందని ప్రసాద్ బాబు పేర్కొన్నారు.విద్య మరియు ఆరోగ్యం: విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాల కోసం భారీగా నిధులు కేటాయించడం సామాన్యుడికి ఎంతో మేలు చేస్తుందన్నారు.మహిళా సంక్షేమం: "దీపం" పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మరియు మహిళలకు ఆర్థిక సాయం అందించే పథకాలపై ప్రసాద్ బాబు హర్షం వ్యక్తం చేశారు.రాయలసీమ ప్రాజెక్టులు రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చూపిస్తున్న చొరవను ఆయన ప్రశంసించారు. హంద్రీ–నీవా వంటి ప్రాజెక్టుల పనులు వేగవంతం కావడం వల్ల ఈ ప్రాంత రైతాంగానికి గొప్ప ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.చివరగా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రజల అవసరాలను గుర్తించి అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గార్ల సమష్టి కృషికి ఈ బడ్జెట్ ఒక నిదర్శనం అని ప్రసాద్ బాబు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలు మరియు నాయకులు ఈ బడ్జెట్ వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీశైల మల్లన్నకు పొందూరు తలపాగా

- 360 అడుగుల తలపాగను సిద్ధం చేసిన చేనేత కార్మికులు
- మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని మల్లన్న సన్నిధి చేరుకున్న తలపాగా





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహా శివుడికి ప్రీతికరమైన శివరాత్రి రోజున మల్లికార్జున స్వామికి తలపాగా అలంక రించేందుకు పొందూరు తలపాగా సిద్ధమైంది. ధర్మ నిష్ఠతో ,ఓర్పు తో చేనేత కార్మికులు ఆ తలపాగా ను తయారు చేశారు. శ్రీశైల మల్లన్న పెళ్లికి తలపాగా ఒక విశేషం. అటువంటి విశేషమైన కార్యక్రమానికి ప్రపంచస్థాయిలోనే ఖాదీ చేనేత వస్త్రాలకు ఓ ప్రత్యేక మైన గుర్తింపు ఉన్న పొందూరు పట్టణం నుండి శ్రీశైల మల్లన్నకు 360 అడుగుల తలపాగా ప్రతీ సంవత్సరం శివరాత్రి రోజున పంపడం ఇక్కడ చేనేత కార్మికులకు ఆనవాయితీ. శివరాత్రి వస్తుందంటే రెండు నెలలు ముందుగా నిరంతరం శివ నామస్మరణ తో ఉపవాస దీక్షలో ఇంటిల్లపాది ఈ వస్త్రాన్ని తయారు చేస్తారు. తరతరాలుగా శ్రీ శైల మల్లికార్జున స్వామికి ఖాదీ వస్త్రాలతో తయారు చేసిన 360 అడుగుల తలపాగ ,భ్రమరాంబ దేవికి పట్టుచీర, సెనగల బసవన్నకు ఒక పంచె ప్రతీ ఏటా నేచి శ్రీ శైలం మల్లన్నకు తీసుకు వెళ్తారు. ఎంతో భక్తి శ్రద్ధలతో , ఉపవాస దీక్షతో పొందూరు పట్టణం లావేటి వీధికి చెందిన శివ భకులైన చేనేత కార్మికులు ప్రత్యేకంగా 360 అడుగుల తలపాగా సిద్ధం చేశారు. ముందుగా తయారు చేసిన తలపాగా ను మండల కేంద్రంలో గల శివాలయంలో మహాశివుడు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామమంతా ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టి, తలపాగాను శ్రీశైల మల్లన్నకు అలంకరించేందుకు తీసుకువెళ్లారు.. ఆ సాంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తూ వీరంతా శ్రీశైలం చేరుకుని రెండు రోజుల ముందు తలపాగా ను తోటిక వెంకట్రావు ,పద్మ దంపతులు శ్రీశైలం లో సమర్పించిన అనంతరం పురోహితులు విశేషంగా వేదమంత్రాలతో పూజలు నిర్వహించి మల్లన్నకు శివరాత్రి పర్వదినాన అలంకరిస్తారు.

# శివరాత్రి మహోత్సవాల్లో ప్రత్యేక ఏర్పాట్లు,ఈవో వి,గిరి కృష్ణ వెల్లడి....

## 40 సంవత్సరాల తర్వాత వైభవంగా మోత కారులచే స్వామి అమ్మవార్ల గ్రామ ఉత్సవం....





**ముత్తుకూరు ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి ) :** కృష్ణపట్నం గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోగల శ్రీ కామాక్షి దేవి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ప్రత్యేకించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని కృష్ణపట్నం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయాల ఈ వో వి, గిరి కృష్ణ వెల్లడించారు, శనివారం సాయంత్రం సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఆలయాలు ఈఓ గిరి కృష్ణ మాట్లాడుతూ 15 16 17 తారీకుల్లో మూడు రోజులపాటు జరిగేటువంటి మహాశివరాత్రి మహోత్సవాలకు స్థానికులే కాకుండా సుదీర్ఘ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో సుమారు 15 వేల మంది పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వసతి ఏర్పాట్లును దేవస్థానం చేసిందని ఆయన తెలిపారు, మొబైల్ టాయిలెట్స్ , 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా వైద్య సదుపాయం, ఐదు మంచినీటి సింటెక్స్ ట్యాంకర్లు సీసీ కెమెరాలు ఏర్పాటు, జరిగిందన్నారు, అదేవిధంగా భద్రతాపరంగా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు నిర్వహిస్తుందని తెలియజేశారు, స్వామిని దర్శించుకునే సమయంలో క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులకు వాటర్ ప్యాకెట్స్, బాటిల్స్, మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్స్ అందజేయటం జరుగుతుందని ఈవో తెలియజేశారు,

ఈ నెల నాలుగో తారీఖున ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన కోఆర్డినేషన్ సమావేశం జరిగిందని దాని ప్రకారం అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ శివరాత్రి మహోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను చేశామని ఆయన పేర్కొన్నారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా 40 సంవత్సరాల తర్వాత స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం పగటి పూట మోత కారులుచే నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఏటా స్వామి వారి గ్రామోత్సవం రాత్రి ఒంటి గంట తర్వాత నిర్వహించడం జరిగేదని ఈసారి భక్తులకు స్వామిని ప్రతి ఒక్కరు కనుల పండుగగా దర్శించుకునే విధంగా పగలు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర అంగరంగ వైభవంగా గ్రామోత్సవం చేయటం జరుగుతుందని ఆయన అన్నారు, భక్తులు సౌకర్యాల విషయంలో ఎన్నో విమర్శలు తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లను దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిందని వెల్లడించారు ప్రత్యేకించి మొబైల్ టాయిలెట్లు 14 ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దేశ్వర స్వామి ఆలయం వద్ద కొన్ని అలాగే శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో అక్కడ మరికొన్ని ఏర్పాటు చేశామని తెలిపారు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో శివరాత్రి మహోత్సవాలు జరగనున్నాయని ఈఓ పేర్కొన్నారు, ఆదాని కృష్ణపట్నం పోర్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో దేవస్థానం వారితో కలిపి భారీ అన్నదాన కార్యక్రమం 7:00 నుంచి మొదలవుతుంద నీ అదేవిధంగా వారి సహకారంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ని కూడా ఈసారి భారీ ఎత్తున ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు, మరియు స్వామివారి ఉత్సవంతో ప్రత్యేకించి గుస్పాడీ, నాట్య విన్యాసాలు, ముంబై దూల్తాషా, విన్యాసాలు బటర్ఫ్లై అనే కొత్త ఒక విన్యాసాన్ని స్వామివారి గ్రామోత్సవంతో పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఇవన్నీ స్వామి ఉత్సవంలో వైభవంగా ముందుకు నడిపించడానికి వెళ్తుంటాయని స్వామివారు వెనక వస్తూ ఉంటార ని ఈవో తెలియజేశారు, స్వామి దర్శనానికి వచ్చేటువంటి భక్తులకు వాహనాల పార్కింగ్ ప్రదేశము ఊరి చివర ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు సహకరించాలని ఈవో గిరి కృష్ణ కోరారు. మహాశివరాత్రి మహోత్సవాలకు స్థానిక ప్రజలే కాక ఇతర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామి వారి ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రామ అభివృద్ధి నా బాధ్యత.. ప్రజల మన్ననలే నా బాధ్యత

## : సర్పంచి సువర్ణ రాజు



**పోడూరు, ( ప్రజాజ్యోతి), ఫిబ్రవరి– 14 :** ప్రజా సమస్యల పరిష్కారమే నా బాధ్యత అని, పోడూరు గ్రామ సమగ్ర ప్రగతే నా లక్ష్యంగా పనిచేస్తున్నానని, గ్రామ ప్రజల మన్ననలు పొందటమే అభిలాష అని పోడూరు గ్రామ సర్పంచ్ శెట్టి బత్తుల సువర్ణ రాజు అన్నారు. పోడూరు వీరభద్రుడు స్వామి ఆలయం వెనుక నుండి పొత్తూరు వారి వీధిలో కొంతమేర సీసీ రహదారి పనులను ఆయన ప్రారంభించి దగ్గరుండి పనులను పరిశీలించి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి సువర్ణరాజు మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత మేరకు పరిష్కరిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులకు పెద్దపేట వేసి పంచాయితీ నుండి ప్రజలకు కల్పించాల్సిన సదుపాయాలను కల్పించడంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వాదము అండదండలతో గెలిపించిన పదవి బాధ్యతలను ఐదేళ్ల పాలల్లో నిర్విరామంగా పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీల బోయిన జయరామకృష్ణ, గ్రామ మాజీ వార్డు సభ్యుడు, పోడూరు అంబేద్కర్ బాబు జగ జీవన్ రామ్ ఎస్సీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కలిగితే మోహన్ రావు, కార్యదర్శి ఎం. వెంకటలక్ష్మి, సిబ్బంది నారాయణ మూర్తితదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,